సాక్షి 24|7
ప్రకాశం
బుధవారం 3-1-2018

ఆదాకి ఆదా.. ఆరోగ్యానికి ఆరోగ్యం



ఏపీ ప్రత్యేక పోలీస్ రక్షణ దళం చేపట్టిన సైకిల్ ర్యాలీని మంగళవారం ఒంగోలులోని తాలూకా పోలీస్‌స్టేషన్ వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, దినసరి పనులకు సైకిల్ వాడితే ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని చెప్పారు.

-16లో

ప్రజారోగ్యంతో ఆటలొద్దు

- వైద్య కమిషన్ బిల్లుపై డాక్టర్ల మండిపాటు
- ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య సేవలు బంద్

–3లో..

టమోటా!

- కిలో రూ.2కు పడిపోయిన ధర
- కోత కూలీ కూడా రాక రైతన్న దిగాలు

– 16లో..

- జిల్లాపై హామీల జల్లు
- 2019 నాటికి వెలిగొండ పూర్తి
- రూ.125 కోట్లతో సాగర్ కాలువల ఆధునికీకరణ
- దొనకొండకు మరిన్ని పరిశ్రమలు
- జిల్లాలో పప్పులు, చిరుధాన్యాల పరిశ్రమ
- 'జన్మభూమి–మా ఊరు'లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డిజిటల్ రిమోట్‌తో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



దర్శిలో అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పక్కన మంత్రులు శిద్దా రాఘవరావు, పి.నారాయణ, ఎమ్మెల్సీ కరణం బలరాం, కలెక్టర్ వినయ్‌చంద్ తదితరులు

హామీల సునామీ!

సాక్షి ప్రతినిధి, ఒంగోలు/దర్శి: జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి హామీల సునామీ సృష్టించారు. జిల్లా ప్రజలపై వరాల జల్లు కురిపించారు. ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటుతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. రాష్ట్ర అటవీ శాఖమంత్రి శిద్దా రాఘవరావు సొంత నియోజకవర్గం దర్శిలో మంగళవారం జరిగిన ఐదో విడత 'జన్మభూమి–మా ఊరు' తొలిరోజు కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. 2018 నాటికి వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు

- మిగతా 2లో ▶



పట్టుగూళ్లు అల్లుతున్న పురుగులు

పట్టు సాధించారు

- పట్టు పరిశ్రమపై పశ్చిమ ప్రకాశం రైతుల ఆసక్తి
- తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం
- గిద్దలూరు ప్రాంతంలో 1,500 ఎకరాలకు పైగా మల్బరీ తోటల సాగు
- కుటుంబమంతటికీ ఉపాధి మార్గం
- ఏడాదికి నాలుగైదు పంటల తీస్తున్న వైనం
- మెలకువలు తెలిస్తే లక్షలు ఆర్జించవచ్చంటున్న అధికారులు

గిద్దలూరు: పశ్చిమ ప్రకాశం.. పట్టు పరిశ్రమకు అనుకూలమైన ప్రదేశం. పట్టు పరిశ్రమ స్థాపించుకున్న రైతులు వారి ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంటున్నారు. 20 ఏళ్ల క్రితంతో పోల్చుకుంటే ప్రస్తుతం మల్బరీ తోటల పెంపకం, పట్టు పురుగుల

- మిగతా 2లో ▶

హామీల సునామీ!

▶మొదటి పేజీ తరువాయి



జన్మభూమి మాఊరు ప్రారంభ సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

పూర్తి చేసి 2019 నాటికి మొత్తం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులు ప్రస్తుతం ఆలస్యంగా జరుగుతున్నాయని చెప్పిన ఆయన పాత కాంట్రాక్టర్ల ఒప్పందాన్ని రెండు, మూడు రోజుల్లో రద్దు చేస్తున్నట్లు తెలిపారు. తిరిగి టెండర్లు పిలిచి కొత్త కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నట్లు చెప్పారు. 2019 నాటికి పనులు పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. గోదావరి నీటిని పెన్నాపై నిర్మించిన సోమశిలకు తరలిస్తామని, రాళ్ళపాడు ప్రాజెక్టును పూర్తి చేస్తామని చంద్రబాబు చెప్పారు.

ఒంగోలులో మైనింగ్ యూనివర్సిటీ..

రూ.125 కోట్లతో నాగార్జున సాగర్ కాలువలను ఆధునీకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఒంగోలులో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో పాటు మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో అధికంగా పండే పప్పులు, చిరుధాన్యాల పరిశోధనల కోసం యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దొనకొండ పారిశ్రామిక కేంద్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే 11 వేల ఎకరాల భూములను పరిశ్రమలకు కేటాయించేందుకు సిద్ధం చేసినట్లు చెప్పారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి..

మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దర్శి నియోజకవర్గంలో రూ.1750 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. 15 ఏళ్లలో జరిగే అభివృద్ధిని ఇప్పటికే చేశామన్నారు. దొనకొండ పారిశ్రామిక హబ్‌లో మరిన్ని కొత్త పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. చంద్రన్నబీమా, ఫైబర్‌గ్రిడ్ వంటి అభివృద్ధి పథకాలు ఏపీలో జరిగినట్టు ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను రోల్డ్ మోడల్‌గా తీసుకుంటున్నాయని మంత్రి చెప్పారు.

అభివృద్ధి పథకాల ప్రారంభం..

తొలుత హెలికాప్టర్‌లో దిగిన సీఎం రంగోలి కార్యక్రమంలో మహిళలు వేసిన ముగ్గులను, విద్యార్థుల కబడ్డీ పోటీలను తిలకించారు. మహిళలతో కలసి నృత్యం చేశారు. అభివృద్ధి పథకాల స్టాల్స్‌ను పరిశీలించారు. రాష్ట్రంలో జరిగే జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని, నియోజకవర్గంలో రూ.163.66 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను సభా ప్రాంగణం నుంచే డిజిటల్ రిమోట్ ద్వారా ప్రారంభించారు. అనంతరం వేదికపైకి చేరుకుని ప్రసంగించారు. ఈ సందర్భంగా దిల్‌హన్ పథకం ద్వారా నూతన ముస్లిం జంటలకు రూ.50వేలు, జెరూసలే యాత్ర చేసిన పాస్టర్లకు రూ.50వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బలరాం, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, కమీషనర్లు ఉదయలక్ష్మీ, ఎస్ఎస్ రావత్, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ, జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కరణం వెంకటేష్, శిద్దా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు సాధించారు

▶మొదటి పేజీ తరువాయి

పెంపకం చాలా సులువుగా మారింది. పని సులభం కావడంతో పాటు ఆదాయం కూడా బాగుంది. దీంతో రైతులు ఈ పరిశ్రమపై ఆసక్తి చూపుతున్నారు. గత ఐదేళ్లుగా తక్కువ విస్తీర్ణంలో ఉన్న మల్బరీ తోటల సాగు నేడు 1,500 ఎకరాలకు పైగా విస్తరించింది. తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడులతో పట్టు పురుగుల పెంపకం చేపట్టి రైతులు అధిక ఆదాయాన్ని గడిస్తున్నారని చెప్పవచ్చు.

ఏటా నాలుగు పంటలకు అవకాశం...

మల్బరీ తోటల్లో పెంచే ఆకును తీసుకువచ్చి పట్టు పురుగులకు మేతగా వేసి 28 రోజుల పాటు పెంచితే అవి పెరిగి పెద్దవై పట్టు గూళ్లు అల్లుతాయి. ఒక పంటను పండించేందుకు మొత్తం 30 రోజుల కాల వ్యవధి అవుతుంది. పంట పూర్తి అయ్యేలోగా ఆకు పూర్తవుతున్నందున మరో నెల ఆగితే మల్బరీ తోట పెరిగి పెద్దదై తిరిగి పట్టు పురుగులను పెంచుకునేందుకు తోటలో ఆకు సిద్ధమవుతోంది. ఇలా ఏడాదికి నాలుగు నుంచి ఐదు పంటలు పండించవచ్చు. కొందరు రైతులు రెండు ఎకరాల్లో మల్బరీ సాగు చేసి ఎకరాకు ఒక పంటగా చేసుకుని ఏడాదంతా పురుగులు పెంచుతూ సంవత్సరానికి 10 పంటలు తీస్తున్నారు. తద్వారా ఎక్కువ ఆదాయం లభిస్తుందని రైతులు చెబుతున్నారు.

పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ

మల్బరీ సాగుకు పెట్టుబడి చాలా తక్కువగా, ఆదాయం ఎక్కువగా ఉంటుంది. పంట సాగు చేసేందుకు ప్రారంభంలోనే పెట్టుబడి ఉంటుంది. ఆ తర్వాత తక్కువ ఖర్చుతోనే పంటలు తీసే అవకాశం ఉంటుంది. మల్బరీ తోట పెంపకానికి, పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తున్నారు. వాటి ద్వారా రైతులు మరికొంత పెట్టుబడిని తగ్గించుకునే అవకాశం లభిస్తుంది. ఎకరం మల్బరీ తోట ఉంటే అందులో 300 పట్టు గుడ్లను తీసుకుని పెంచుకునే అవకాశం ఉంటుంది. తద్వారా 150 నుంచి 200 కిలోల వరకు పట్టు గూళ్లను ఉత్పత్తి చేయవచ్చు. ప్రస్తుతం మార్కెట్ ధర రూ.450 నుంచి రూ.600వరకు పలుకుతోంది. దీని ప్రకారం పంటకు రూ.67వేలు ఆదాయం వస్తుంది. ఇందుకు పెట్టుబడి, కూలీలు ఖర్చులు రూ.25వేలు వేసుకుంటే నెలలో రూ.40వేలు ఆదాయం తీయవచ్చు. ఏడాదికి నాలుగు పంటలు పండిస్తే రూ.లక్షా, 60వేలు ఆధాయం వస్తుంది. ఇలా రైతులు మల్బరీ సాగుపై మక్కువ చూపుతున్నారు.



చంద్రికల నుంచి గ్రేడింగ్ చేస్తున్న కూలీలు



పురుగులకు మల్బరీ ఆకు వేస్తున్న రైతు

సాగుకు చేయూత...

మల్బరీ సాగుచేసే రైతులకు ప్రభుత్వం అనేక రకాలుగా చేయూతనిస్తోంది. పట్టు పురుగుల పెంపకం చేపట్టే రైతులకు రెండు రకాల షెడ్లు నిర్మించుకునేలా రూపొందించారు. ఎస్సీ, ఎస్టీలకు 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుతో షెడ్డుకు రూ.3.60 లక్షలు, 30 పొడవు, 20 వెడల్పుతో నిర్మించుకుంటే రూ.2.47లక్షలు రాయితీ ఇస్తుంది. ఓసీ, బీసీ రైతులకు పెద్ద షెడ్డుకు రూ.1.37లక్షలు, చిన్న షెడ్డుకు రూ.87వేలు రాయితీ ఇస్తుంది. వీటితో పాటు మల్బరీ సాగుకు అవసరమైన మొక్కలకు ఒక్కో మొక్కకు రూ.1.75లు ఇస్తుంది. ఇలా ఎకరానికి 5,500 మొక్కలకు ప్రభుత్వం నగదు చెల్లిస్తుంది. రేరింగ్ షూట్‌లు, ర్యాక్‌ల కొనుగోలుకు రూ.19,125లు రాయితీ రూపంలో చెల్లిస్తుంది. నేత్రికలు, ట్రేల కొనుగోలుకు రూ.70వేలు రాయితీ ఇస్తుంది. రైతు కేవలం రూ.8,700 చెల్లిస్తే సరిపోతుంది. దీంతో పాటు రేరింగ్ షెడ్ వరండా నిర్మాణానికి రూ.22,500 ప్రభుత్వం చెల్లిస్తుంది. వేపచెక్క, సున్నం, బ్లీచింగ్, ఫ్లోరిన్ డయాక్సైడ్ వంటి వస్తువులు 50 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నారు.

పట్టు గూళ్లకు ప్రోత్సాహకాలు...

రైతులు ఉత్పత్తి చేసిన పట్టుగూళ్లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది. కిలో పట్టుగూళ్లకు రూ.50 చొప్పున ఎన్ని కిలోల గూళ్లు మార్కెట్‌లో విక్రయించారో అన్ని గూళ్లకు ప్రభుత్వం నుంచి నగదు రూపంలో రైతు ఖాతాలో వేస్తున్నారు. రైతులు పండించిన పట్టుగూళ్లను మదనపల్లె, హిందూపురం, పలమనేరు, ధర్మవరం పట్టణాల్లో ఉండే మార్కెట్‌లో విక్రయిస్తారు. అక్కడ రైతులు విక్రయించిన గూళ్ల మొత్తానికి బిల్లులు చెల్లిస్తారు. ఇటీవల పట్టు గూళ్ల ఉత్పత్తి తక్కువగా ఉండటం వలన కిలో పట్టు గూళ్లు రూ.450 నుంచి రూ.500 వరకు డిమాండ్ పలుకుతోంది. ఒకప్పుడు ఈ ధర కిలో రూ.250 మాత్రమే ఉండేది. తక్కువ ధర పలికినా, ఎక్కువ ధర పలికినా ప్రభుత్వం ప్రోత్సాహకం కింద కిలో పట్టు గూళ్లకు రూ.50 చొప్పున చెల్లిస్తోంది.

మార్కెట్ సౌకర్యం ఉంటే మరింత మంది ముందుకు..

జిల్లాలోని గిద్దలూరు, మార్కాపురం, కంభం, బేస్తవారిపేట ప్రాంతాల్లో మల్బరీ సాగు ఎక్కువగా సాగుచేస్తున్నారు. మల్బరీ రైతులు ఉత్పత్తి చేసిన పట్టుగూళ్లను విక్రయించేందుకు జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడం వలన రైతులు రెండు జిల్లాలు దాటి మార్కెట్‌కు వెళ్లాల్సి వస్తోంది. దీంతో గూళ్ల నాణ్యతపై ప్రభావం పడి ధర తక్కువ పలికే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు. స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేస్తే గూళ్ల నాణ్యతతో ఉన్నప్పుడే విక్రయించడం ద్వారా తమకు అధిక ధర వచ్చే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఒక్కోసారి పంట ఫెయిల్ అయి రైతు నష్టపోవాల్సి వస్తుంది. ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో షెడ్డు గాలికి, వానకు దెబ్బతింటోంది. షెడ్డుకు, పంటకు బీమా సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

మంచి ఆదాయమార్గం..



మల్బరీ సాగుపై వచ్చే ఆదాయం ఏ ఇతర పంట సాగు చేసినా రాదు. తక్కువ పెట్టుబడితో, ఇంట్లోని వారే పనిచేసుకుని ఏడాదికి రూ.1.50 లక్షల వరకు సంపాదించవచ్చు. నాలుగు రోజులుగా కిలో పట్టు గూళ్ల ధరలు రూ.600 కు చేరుకుంది. ప్రభుత్వం ప్రోత్సాహం లభిస్తోంది. ఇతర దేశాలకు ఎగుమతి ఒప్పందాల వలన ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. రైతులు ఇప్పుడిప్పుడే పంట సాగుకు ముందుకొస్తున్నారు.

– *జి.సుధాకరశర్మ*, ఏడీ, పట్టు పరిశ్రమశాఖ, మార్కాపురం

బీమా సౌకర్యం కల్పించాలి..



2.50 ఎకరాల్లో మల్బరీ మొక్కలు నాటుకున్నాను. షెడ్డు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కాకుండా అధనంగా రూ.లక్ష ఖర్చయింది. ప్రతి పంటకు 400 గుడ్లు పెంచుతున్నాను. తద్వారా 250 కిలోల పట్టు గూళ్లు తయారవుతున్నాయి. ప్రతి పంటకు పెట్టుబడి పోను రూ.70వేల వరకు మిగులుతున్నాయి. మల్బరీ కంటే ఎక్కువ ఆధాయం వచ్చే పంట లేదనిపిస్తుంది. వర్షాకాలంలో షెడ్లు దెబ్బతింటున్నాయి. దోమలు, వాతావరణ మార్పుల వలన పురుగులు చనిపోతున్నాయి. షెడ్డుకు, పురుగుల పంటకు బీమా సౌకర్యం కల్పించాలి.

– *కొమ్మునూరి రంగయ్య*, మల్బరీ రైతు, సంజీవరాయునిపేట

అధికారులే పురుగులను ఇస్తున్నారు..



పట్టు గుడ్లను తాము కొనుగోలు చేసి పొదిగించడం వలన ఇబ్బందులు జరిగేవి. అలా కాకుండా ఇప్పుడు పట్టు పరిశ్రమశాఖ అధికారులే గుడ్లను పొదిగించి ఎనిమిది రోజులు పురుగులను పెంచిన తర్వాత మాకు ఇస్తున్నారు. ఇందుకు వంద గుడ్లకు గాను రూ.700 తీసుకుంటున్నారు. దీని వలన మేం నష్టపోకుండా ఉంటున్నాం. మేము 20రోజులు పాటు పురుగులను పెంచి గూళ్లను తయారు చేయించి వాటిని విక్రయించుకోవడం వలన లాభాలు తీయగలుగుతున్నాం.

– *దారా రామయ్య*, తిమ్మాపురం.

నీరున్నా ఆయకట్టును ఎండగట్టారు

- వరి పంటకు సాగర్ నీరివ్వడంలో విఫలం
- ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ విమర్శ

త్రిపురాంతకం: సాగర్ నీరు వృథాగా పోతున్నా వరి పంటకు నీరివ్వడంలో ప్రభుత్వం విఫలమైందని సంతనూతలపాడు ఎమ్మెల్యే యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. ఆయన మంగళవారం త్రిపురాంతకం త్రిపురవిహార్ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. రెండేళ్లు సాగర్ జలాశయంలో నీరులేక పంటకు సాగునీరు విడుదల చేయలేకపోయారని, కానీ, ఈ ఏడాది డ్యాంలో పంటకు అవసరమైనంత నీరున్నా ఆయకట్టుకు నీరివ్వకుండా ఎండగట్టారని విమర్శించారు. గుండ్లకమ్మకు నీరివ్వొద్దని ఎవరూ అనబోరని, సాగర్ ఆయకట్టులోని 4.35 లక్షల ఎకరాలకు పంటలకు, ప్రధానంగా వరికి నీరిచ్చి ఉంటే రైతులుకు ప్రయోజనకరంగా ఉండేదని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక పక్క తెలంగాణ ప్రభుత్వం నీరు వాడుకుంటుండగా.. మన రాష్ట్ర ప్రభుత్వం సాగర్ కాలువ పరిధిలో ప్రధాన ఆయకట్టును విస్మరించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. దీనిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి తక్కువ కాలం వరి పంటకైనా నీరు ఇచ్చి రైతులకు తిండి గింజలు, పశువులకు మేతను సమకూర్చుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఇలాగే కొనసాగితే గతంలో ఈ ఆయకట్టులో వరి పండించే వారని చెప్పుకోవాల్సిన పరిస్థితి రావచ్చన్నారు. జన్మభూమి కార్యక్రమాలపై సురేష్ మాట్లాడుతూ దీనివల్ల ప్రజలకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదని, ఇప్పటికే లక్షలాదిగా అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అమరావతి– అనంతపురం వెళ్లే రహదారిని ఒకసారి ఎక్స్‌ప్రెస్ హైవే అంటూ.. మరోసారి నేషనల్ హైవే అని చెబుతున్నారని, అసలు రోడ్డు ఉందా లేదా.. అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచిపోయాయని, పనులు చేయకుండా ప్రజల్ని ఇంకెతకాలం మభ్యపెడతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పెద్దపోతు చంద్రమౌళిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోట్ల సుబ్బారెడ్డి, సాగర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వజ్రాల కోటిరెడ్డి, పార్టీ నాయకులు శింగారెడ్డి పోలిరెడ్డి, దగ్గుల గోపాల్‌రెడ్డి, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, మురారి గాలెయ్యాయాదవ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేష్

'చిల్ల' చిన్న ఆశ..!


పొగాకు బ్యారన్లకు తరలించటానికి కట్టెలు సిద్ధం చేస్తున్న కూలీలు


అమ్మకానికి చిల్ల కట్టెలను తీసుకెళ్తున్న రైతు

- చిల్లచెట్లు నరుకుతూ ఉపాధి పొందుతున్న రైతులు
- కరువు నేపథ్యంలో తప్పని తిప్పలు

యర్రగొండపాలెం: సాగు కలగానే ఉంది.. ఆకలి నిజంలాగానే మారింది. కానీ రైతులకు కలలోనే ఆకలి తీరుతోంది. కరువొచ్చి ఆనందాన్ని నేలలో పాతేసింది. వర్షం చుక్క నేలను తాకక మొక్క మొలవడం లేదు.. ఒక్క పిచ్చి చెట్లు మినహా! అందుకే ఈ చిల్ల చెట్లే ప్రస్తుతం అన్నదాతకు ఆసరాగా మారాయి. మండలంలోని చిన్న, సన్నకారు రైతులు, పనులులేక వలసలు వెళ్లలేక ఇంటిపట్టునే ఉండే కూలీలు తమ పొలాల్లో, గట్లపై, బంజరుభూముల్లో, గ్రామాల్లో రోడ్ల వెంట ఏపుగా పెరిగిన పిచ్చిచెట్లను నరికి అమ్ముకుంటున్నారు. ఈ కలప టన్ను రూ. 1700 నుంచి రూ. 2000 వరకు పలుకుతోందని రైతులు తెలిపారు. ఈ కలపను దళారులు అధిక ధరలకు పొగాకు బ్యారన్లకు అమ్ముకుంటారు. ఒంగోలు, కందుకూరు, పొదిలిలతో పాటు గుంటూరు జిల్లాలోని వినుకొండ, నరసరావుపేట తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక రైతు కుటుంబం రోజుకు ఒక బండి పిచ్చిచెట్ల మొద్దులను సేకరిస్తే వారికి రోజువారి కూలి గిట్టుబాటు అవుతోంది. రైతులకే కాకుండా లారీల్లో లోడు చేసే ముఠాకూలీలకు కూడా ఉపాధి దొరుకుతోంది.

నడిరోడ్డుపై మున్సిపల్ కార్మికుడు దుర్మరణం


మృతుడు రమణ

ఒంగోలు క్రైం: స్థానిక దక్షిణ బైపాస్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒంగోలు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు కొమరగిరి రమణ (30) దుర్మరణం పాలయ్యారు. రోడ్డు మార్జిన్ వెంట నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఆ ప్రమాదంలో రమణ అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం తెలుసుకున్న ఒంగోలు తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు నగరంలోని కేశవస్వామి పేటలో నివాసం ఉంటున్నాడు. ఒంగోలు తాలూకా హెడ్ కానిస్టేబల్ కె.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ప్రజారోగ్యంతో ఆటలొద్దు

- వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించిన వైద్యులు
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సేవలు బంద్


నిరసన తెలుపుతున్న వైద్యులు

ఒంగోలు సెంట్రల్:

జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్‌డే నిర్వహించాలనే పిలుపు మేరకు మంగళవారం నగరంలో ప్రైవేటు వైద్యశాలలు బంద్ పాటించాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యకలాపాలు నిలచిపోయాయి. అయితే అత్యవసర విభాగంలో రోగులకు మాత్రం సేవలందించారు. స్థానిక ఐఎంఏ హాలులో నిర్వహించిన సమావేశంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. జయశేఖర్ మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును స్టాండింగ్ కమిటీకి మంగళవారం రిఫర్ చేశారన్నారు. అనంతరం బడ్జెట్‌లోపల బిల్లును తయారు చేస్తారని చెప్పారు. దీంతో తాత్కాలికంగా తాము నిరసనను విరమించుకుంటున్నట్లు తెలిపారు. ఆయూష్ వైద్యులకు ఏ పరీక్ష లేకుండా అల్లోపతిలో రిజిస్టర్ చేసి ఎంబీబీఎస్ పట్టా ఇవ్వాలనుకోవడం దారుణమని చెప్పారు. బ్రిడ్జ్ కోర్సుల పేరుతో అర్హతలేని వారిని ప్రవేశపెడుతూ కేంద్రం ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటోందని ధ్వజమెత్తారు. ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ అంటూ ప్రజల ఆరోగ్యాన్ని వారి చేతుల్లో పణంగా పెడుతోందన్నారు. ప్రభుత్వ రంగంలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించకుండా, వైద్యులను దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. దేశ ఆరోగ్యవిధానాల రూపకల్పనలో ఐఎంఏలను భాగస్వాములుగా చేయాలని కోరారు. ఆరోగ్యవిధానాల రూపకల్పనలో బ్యూరోక్రాట్ల పాత్రను నామమాత్రం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు నల్లూరి రాఘవరావు, విద్యాశంకర్, ఫణిదర్, శారద, సరోజిని, మణిమాల, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

తుదిశ్వాస విడిచిన చిన్నారి


జనైత్ మృతదేహం

వేటపాలెం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 31 రాత్రి జబ్బార్‌కాలనీ నుంచి వేటపాలెంవైపు రామానగర్‌కు చెందిన షేక్ సుభాని తన కుమారుడు,కుమార్తెతో కలిసి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ముగ్గురూ కింద పడిపోయారు. సుభాని, ఆయన కుమార్తెకు స్వల్ప గాయాలు కాగా కుమారుడు జనైత్(4)కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించగా మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటకృష్ణయ్య తెలిపారు. మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

–నాలుగైదు రోజుల క్రితం చనిపోయినట్లు అనుమానం

ఒంగోలు క్రైం: నగరంలోని పాత బైపాస్ వద్ద ఎస్ఎస్ ట్యాంక్–1 సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం ఒంగోలు తాలూకా పోలీసులు కనుగొన్నారు. ఎస్ఎస్ ట్యాంక్ సమీపంలోని కాఫీ బార్ దగ్గరలో ఓ మురుగు కుంటలో బోర్లా పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ కదం సుధాకర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే నాలుగైదు రోజుల క్రితం మృతి చెందినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహంపై ఎలాంటి గాయాలు కూడా లేవని దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు. స్థానిక వీఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

నా తోటే నాకు ముఖ్యం!

– మేజరుకు గండి కొట్టి సుబాబుల్ తోటలకు నీరు పెట్టుకుంటున్న ప్రబుద్ధుడు


సంతమాగులూరు మేజరుకు గండిపెట్టడంతో రోడ్డుపై పారుతున్న సాగర్‌నీరు

సంతమాగులూరు: ఎవరేమైపోతే మాకేంటి.. మా తోటలకు నీరు కట్టుకుంటే చాలు అన్న చందంగా ఉంది కొందరు రైతుల పరిస్థితి. కాలువ తూముల ద్వారా పొలాలకు, నీరు కడితే ఆలస్యం అవుతుందనుకున్నారేమో ఏమో, ఏకంగా ఫత్తేపురం సమీపంలోని సంతమాగులూరు మేజరుకు గండి కొట్టి సుబాబుల్ తోటలకు నీరు కడుతున్నారు. దీంతో నీటి కోసం ఎదురు చూస్తున్న కంది, శనగ, మిరప, పత్తి రైతులు లబోదిబోమంటున్నారు. ఫత్తేపురం సమీపంలోని సంతమాగులూరు మేజరుకు ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు గండి కొట్టి సుబాబుల్ తోటలకు నీరు తరలిస్తున్నాడు. దీంతో మేజరు నుంచి వెళ్లే నీరు రహదారిపైగా ప్రవహిస్తుండడంతో, రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.

అధికారుల అండదండలతోనే?

ఏకంగా సాగరు మేజరు కాలువకు గండి కొట్టి, సుబాబుల్ తోటలకు నీరు కడుతున్నరంటే, దాని వెనుక అధికారుల అండదండలు లేకుండా ఉన్నాయా? అని స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు కల్పించుకుని మేజరుకు కొట్టిన గండిని పూడ్పించాలని కోరుతున్నారు. దీనిపై ఎన్స్పీ జేఈ తేజశ్వనిని వివరణ కోరగా ఈ విషయం తనకు తెలియదని వెంటనే సిబ్బందిని పంపించి గండిని పూడ్చుతామని వివరించారు.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.
(ఒంగోలు నుంచి తెనాలి వైపునకు - డౌన్‌లైన్)

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
17487	తిరుమల	తిరుపతి	విశాఖపట్నం(రోజూ)	00.53
12829		చెన్నై	భువనేశ్వర్(శని)	01.28
12852		చెన్నై	భిలాస్‌పూర్ (మంగళ)	01.28
22870		చెన్నై	విశాఖపట్నం (బుధ)	01.28
22631		చెన్నై	బికనీర్ ఏసీ (శుక్ర)	01.28
12664	తిరుచ్చి	తిరుచునాపల్లి	హౌరా (బుధ,శని)	03.10
12666		కన్యాకుమారి	హౌరా (ఆది)	03.10
15629		చెన్నై ఎగ్మూర్	గౌహతి (మంగళ)	03.10
15929		చెన్నై ఎగ్మూర్	దిబ్రూగర్ టౌన్ (శుక్ర)	03.10
12897		పాండిచ్చేరి	భువనేశ్వర్ (గురు)	03.10
22646	అహల్యానగరి	తిరువనంతపురం	ఇండోర్ (ఆది)	03.30
22648		తిరువనంతపురం	కోర్బా (మంగళ,శుక్ర)	03.30
12522		ఎర్నాకుళం	బరోని (శని)	03.30
12512	రప్తీసాగర్	తిరువనంతపురం	గోరఖ్‌పూర్ (సోమ,బుధ,గురు)	03.30
12840	మెయిల్	చెన్నై	హౌరా (రోజూ)	03.45
13352	బొకారో	అలెప్పీ	ధన్‌బాద్/టాటా (రోజూ)	04.27
17229	శబరి	కొచ్చివేలి	హైదరాబాద్ (రోజూ)	04.40
12864	యశ్వంత్‌పూర్	యశ్వంత్‌పూర్	హౌరా (రోజూ)	06.53
12611	గరీబ్‌రథ్	చెన్నై	నిజాముద్దీన్ (శని)	09.50
17405	కృష్ణా	తిరుపతి	ఆదిలాబాద్ (రోజూ)	09.58
16031	అండమాన్	చెన్నై	జమ్మూతావి (బుధ,గురు,ఆది)	10.26
16093	లక్నో	చెన్నై	లక్నో (మంగళ,శని)	10.26
22643		ఎర్నాకుళం	పాట్నా (మంగళ,బుధ)	10.50
12515		తిరువనంతపురం	గౌహతి (సోమ)	10.50
12509		బెంగళూరు	గౌహతి (గురు,శుక్ర,శని)	10.50
12077	జనశతాబ్ది (వయా గుంటూరు)	చెన్నై	విజయవాడ (మంగళ మినహా)	11.45
12643	మిలీనియం	తిరువనంతపురం	నిజాముద్దీన్ (బుధ)	11.36
12645		ఎర్నాకుళం	నిజాముద్దీన్ (ఆది)	11.36
12390		చెన్నై ఎగ్మూర్	గయ (మంగళ)	12.01
22808		చెన్నై	సత్రాగచ్చి(గురు,ఆది)	12.01
12842	కోరమాండల్	చెన్నై	హౌరా (రోజూ)	12.55
16787	హిమసాగర్	కన్యాకుమారి	జమ్మూతావి (శని)	13.33
16687	నవయుగ	మంగళూర్	జమ్మూతావి (మంగళ)	13.33
12659	గురుదేవ్	నాగర్‌కోయిల్	షాలీమార్ (సోమ)	13.33
12656	నవజీవన్	చెన్నై	అహ్మదాబాద్ (రోజూ)	13.57
22641		తిరువనంతపురం	షాలీమార్(శుక్ర,ఆది)	14.21
12507		ఎర్నాకుళం	గౌహతి(బుధ)	14.21
15901		యశ్వంత్‌పూర్	దిబ్రూగర్‌టౌన్(మంగళ)	14.21
22611		చెన్నై	న్యూజల్పాయ్‌గురి(బుధ)	15.05
17480		తిరుపతి	పూరీ(ఆది,గురు మినహా)	15.22
17482		తిరుపతి	భిలాస్‌పూర్(ఆది,గురు)	15.22
22880		తిరుపతి	భువనేశ్వర్(సోమ)	16.45
22872		తిరుపతి	భువనేశ్వర్(ఆది)	16.45
18568		కొల్లం	విశాఖపట్నం(ఆది)	16.45
16359		ఎర్నాకుళం	పాట్నా(ఆది)	17.45
15119		రామేశ్వరం	వారణాశి(గురు)	17.45
12712	పినాకినీ	చెన్నై	విజయవాడ(రోజూ)	18.31
22613	హల్దియా	చెన్నై	హల్దియా(గురు)	19.00
22852		మంగళూర్	సత్రాగచ్(ఆది)	19.00
12890		యశ్వంత్‌పూర్	టాటానగర్(సోమ)	19.00
12375		చెన్నై	అసన్‌సోల్(శని)	19.00
12295	సంఘమిత్ర	బెంగళూరు	పాట్నా(రోజూ)	19.54
12709	సింహపురి	గూడూరు	సికింద్రాబాద్(రోజూ)	20.34
12578	బాగ్‌మతి	బెంగళూరు	దర్భంగ(శని)	20.37
12763	పద్మావతి	తిరుపతి	సికింద్రాబాద్(రోజూ)	20.50
15905		కన్యాకుమారి	దిబ్రూగర్‌టౌన్ (ఆది)	21.05
12603		చెన్నై	హైదరాబాద్	21.27
17209	శేషాద్రి	బెంగళూరు	కాకినాడ(రోజూ)	21.59
12733	నారాయణాద్రి	తిరుపతి	సికింద్రాబాద్	22.18
17643	సర్కార్	చెన్నై ఎగ్మూర్	కాకినాడ(రోజూ)	22.37
12753	చార్మినార్	చెన్నై	హైదరాబాద్(రోజూ)	22.43
12615	జీటీ	చెన్నై	న్యూఢిల్లీ(రోజూ)	23.25
17401		తిరుపతి	నర్సాపూర్(రోజూ)	23.37
12253		యశ్వంత్‌పూర్	భాగల్పూర్(శని)	23.53
16864		మన్నార్‌గుడి	భక్తి కోటి(మంగళ)	....
22802		చెన్నై	విశాఖపట్నం(ఆది)	....
ప్యాసింజర్‌లు				
57241	ప్యాసింజర్	బిట్రగుంట	విజయవాడ(రోజూ)	05.25
57257	ప్యాసింజర్	తిరుపతి	కాకినాడ(రోజూ)	07.25
57277	ప్యాసింజర్	గూడూరు	విజయవాడ(రోజూ)	09.10
67257	ప్యాసింజర్	ఒంగోలు	తెనాలి(రోజూ)	12.35
67260	ప్యాసింజర్	ఒంగోలు	విజయవాడ(రోజూ)	14.35
67279	ప్యాసింజర్	గూడూరు	ఒంగోలు(రోజూ)	18.15
67297	ప్యాసింజర్	ఒంగోలు	విజయవాడ(రోజూ)	18.35
57329	ప్యాసింజర్	తిరుపతి	గుంటూరు(రోజూ)	20.19

జిల్లా అధికారులు

జిల్లా అధికారి పేరు	హోదా	మొబైల్ నంబర్
వి.వినయచంద్	జిల్లా కలెక్టర్	8886616001
ఎస్.నాగలక్ష్మి	జిల్లా జాయింట్ కలెక్టర్	8886616002
ఎన్.ప్రభాకర్‌రెడ్డి	జిల్లా రెవెన్యూ అధికారి	8886616004
టీ.వెంకటేశ్వర్లు	జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి	8008301512
కైలాష్ గిరీష్	జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి	7093009699
మురళీకృష్ణ	జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు	8886612901
రవీంద్రనాథ్ ఠాగూర్	జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు	9989932874
ఎన్.ఎస్.ఎస్.వి.ప్రసాద్	జిల్లా పంచాయతీ అధికారి	9949900123
సుబ్బారావు	జిల్లా విద్యాశాఖ అధికారి	9849909108
జోసెఫ్	జిల్లా ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమిషనర్	9491088756
సత్య ఏసుబాబు	జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్	9440627100
ఎబిటియస్ ఉదయరాణి	జిల్లా అదనపు ఎస్పీ	9440627101
కే.ఆదంసాహెబ్	ఆర్టీసీ రీజనల్ మేనేజర్	9959225690
డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి	జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి	8886604767
మస్తానయ్య	రిమ్స్ డైరెక్టర్	9849127912
వీ.వీర్రాజు	నీటిపారుదలశాఖ సీఈ	9440100486
ఓ.శారద	ఎన్ఎస్‌పీ ఎస్ఈ	9490757800
మురళి	డీఆర్‌డీఏ పీడీ	9866836669
ఎం.వి.సురేష్‌బాబు	దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్	9491000647

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 31.6° | కనిష్టం : 22.1°



నేడు : స్వల్పంగా గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.




రేపు : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఉదయం సౌకర్యవంతంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.



శుక్రవారం : స్వల్పంగా గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



అసౌకర్యాల నీడలో..

- చైతన్యనగర్‌పై అధికారుల చిన్నచూపు
- కనీస సౌకర్యాలు కల్పించని వైనం
- కాలనీ ఖాళీ చేయాలని అధికారుల వత్తిళ్లు
- డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు..ఇలా అన్నీ సమస్యలే

ఒంగోలు వన్‌టౌన్:

నగరాన్ని రూ.వందల కోట్లతో అభివృద్ధి చేశామని నాయకులు, అధికారుల గొప్పలు చెప్పుకోవడమే గానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎంతో దారుణంగా ఉంది. ముఖ్యంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో శివారు కాలనీవైపు కన్నెత్తి చూడలేదు. దీంతో ఆ కాలనీలన్నీ అసౌకర్యాల నీడలో దయనీయంగా తయారయ్యాయి.

12 ఏళ్ల క్రితం...

2005లో మొదలైన ఈ కాలనీలో ప్రస్తుతం 172 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ 12 ఏళ్లుగా చైతన్య నగర్ కాలనీవాసుల బాధలు మాటల్లో చెప్పలేం. నివాసాలేర్పడి దశాబ్దం గడచినా ఇంతవరకు వారికి పట్టాలు ఇవ్వలేదు. గతంలో ఏదో కారణాలు చెబుతూ అధికారులు కాలనీని ఖాళీ చేయడానికి వత్తిళ్లు తీసుకువచ్చారు. ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అధికారులను నిలువరించి వారికి పక్కాగృహాలు నిర్మించేంత వరకు వారి జోలికి వెళ్లవద్దని చెప్పడంతో నివాసాల తొలగింపు నిలిచిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక చింతలలో అపార్ట్‌మెంట్స్ కట్టిస్తాం ఇక్కడ ఖాళీచేయాలని అధికారులు మళ్లీ వత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. ఈ కాలనీలో నివసించే వారంతా నగరంలోని ఇళ్లలో పారిశుధ్యం, హోటళ్లలో కూలీ పని, భవన నిర్మాణ రంగంలో పనిచేసే నిరుపేదలే. గత 12 ఏళ్లుగా నివాసముంటున్న తమకు పనుల రీత్యా చైతన్యనగర్ అనుకూలంగా ఉందని,ఇక్కడే నివాసాలు కట్టించాలని కాలనీవాసులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఇక్కడ నివసిస్తున్న వారికి ఆధార్‌కార్డులు, ఓటర్‌కార్డులు, రేషన్ కార్డులు చైతన్య నగర్ పేరుతోనే నమోదయ్యాయి. నగరపాలక సంస్థ ఈ కాలనీలో ఏనాడు పారిశుధ్య పనులు చేసిన దాఖలాలు లేవు. మురుగు కాల్వ నిర్మాణం లేదు. దోమల నివారణా చర్యలు శూన్యం. నగరంలో అందరి ఇళ్లకు వెళ్లి శుభ్రంచేసే పారిశుధ్య కార్మికులు నివసిస్తున్న ఈ కాలనీలో ప్రభుత్వం నుంచి ఎటువంటి పారిశుధ్య కార్యక్రమాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే అసలు ఈ కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018కి తావులేదు.

అందేది..అరకొర నీరే

ఈ కాలనీ మీదుగా మల్లవరం మంచినీటి పైపు నిర్మాణం జరిగినా కాలనీకి మంచినీటి పైపులైన్ నిర్మాణం జరగలేదు. పైగా నీటి పైపు నిర్మాణం చేసిన అధికారులు రోడ్డును సగం వరకు తవ్వి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యానికి గుర్తుగా ఆ గొయ్యి ఇప్పటికీ నెలల తరబడి అలానే ఉంది. నగరపాలక సంస్థ ట్యాంకర్ నీళ్లు వస్తేనే ఈ కాలనీకి నీళ్లు. ట్యాంకర్ వస్తే ఒక్కో కుటుంబానికి 2 డ్రమ్ముల నీళ్లు పట్టుకుంటారు. కాలనీలో స్నానం చేయడమంటే పండగ చేసుకోవడమే. వాడుకోవడానికి, బట్టలు ఉతకడానికి నీటి పొదుపు పాటించకపోతే అంతే సంగతులు.


వాటర్ పైపు నిర్మాణానికి రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

రోగాలొస్తే మాకు దిక్కెవరు:



గవర్నమెంటోళ్ళు ఏదోక మందేసి దోమలు లేకుండా చేయాలా. రోగాలొస్తే పెద్దాసుపత్రికి తీసుకెళ్లే స్తోమత మాకు లేదు. రోగాల్తో పిల్లలు బాధపడుతుంటే చూస్తూ ఏం చేయలేపోతున్నాం. తెల్లారి లెగిస్తే కూలీకి పోతేనే నోట్లోకి ముద్దెళ్లేది. రోగాలొస్తే మాకు దిక్కెవరు?

శ్రీరాములు విజయ, కూలీ

మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దండయ్యా:



ఏరోజుకారోజు కూలీ చేసుకుంటేగానీ బతుకు బండి కదలదు. మలాంటోళ్లను ఖాళీ చేయమంటే ఎట్టాగు సామి? పెద్దోళ్లు కనికరం చూపాల, మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దండయ్యా. మాకు నీళ్లు పైపులు వేయాలి.

పోలిచర్ల మరియమ్మ, కూలీ

ఎవ్వరూ పట్టించుకోవడం లేదు:



ఊర్లో అందరికీ సేవలు చేస్తూ బతుకుతున్నాం. మమ్మల్ని మాత్రం ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. ఎన్నికలప్పుడు వచ్చి అన్నీ చెబుతారు, తర్వాత మమ్మల్ని పటించుకోరు. 12 ఏళ్లుగా నివాసముంటున్నాం. అందరికీ కూలీ పనుల రీత్యా కాలనీ అనుకూలంగా ఉంది , మాకు ఇక్కడ అనుకూలంగా ఉంది. అధికారులు మాకు న్యాయం చేసి పుణ్యం కట్టుకోండి.

మద్దూరి రోశయ్య,

టాలెంట్ టెస్టులో పీవీఆర్ విద్యార్థికి ప్రథమస్థానం

ఒంగోలు అర్బన్: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో పీవీఆర్ బాలుర పాఠశాలకు చెందిన సాదినేని యశ్వంత్‌కు ప్రథమస్థానం దక్కిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో విజేతలైన వారికి రూ.1500 నగదుతో పాటు ప్రసంసాపత్రం అందచేశారన్నారు. గెలుపొందిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

దుర్గామల్లేశ్వర స్వామికి పూజలు

ఒంగోలు: స్థానిక పోలేరమ్మ సమేత దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పాలుట్లసాయిశర్మ, కృష్ణశాస్త్రిలు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ కార్యదర్శి వేమా శ్రీను బాలినేనికి ఆలయ ప్రసాదాన్ని అందించారు.


బాలినేనికి వేద ఆశీర్వచనం అందిస్తున్న అర్చకులు

బ్రెయిన్‌పవర్‌పై విద్యార్థులకు అవగాహన

ఒంగోలు:

బ్రెయిన్ పవర్‌పై స్థానిక రాంనగర్‌లోని బీఆర్ ఒలంపియాడ్ స్కూలులో మైటీ మైండ్స్ ట్రైనర్ రామకృష్ణ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు మెదడు సామర్థ్యం శక్తివంతంగా , వేగంగా పెంపొందించుకోవడం ఎలా అనే దానిని వివరించారు. బట్టీ చదువులకు స్వస్తిచెప్పి విషయాలను చూడడం, చేయడం ద్వారా దీర్ఘకాలం మెదడులో సంబంధిత సమాచారం నిక్షిప్తం అవుతుందన్నారు. ఏకాగ్రతతో విషయాలను అధ్యయనం చేయాలని, వాటిని ఆసక్తితో చదివినపుడే మనం వాటిని సంపూర్ణంగా నేర్చుకోగలమన్నారు. క్రమశిక్షణ ద్వారా ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవచ్చని, ఇంద్రియాలు అదుపులో ఉండడం వల్ల చదివే, చూసే విషయాలపై ఏకాగ్రతను సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.


విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న రామకృష్ణ

ప్రకాశం | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

బయోమెట్రిక్‌లో ప్రకాశంకు ప్రశంసలు



కంప్యూటర్‌కు పూలమాలవేసి ఆనందం వ్యక్తం చేస్తున్న డీఈఓ వీఎస్ సుబ్బారావు

ఒంగోలు: గత నాలుగురోజులుగా బయోమెట్రిక్ హాజరులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. దీంతో జిల్లా విద్యా శాఖ అధికారి వీఎస్ సుబ్బారావు, ఏఎస్‌ఓ జె.కృష్ణకుమార్, జిల్లా నోడల్ అధికారి ఎ.అజీమ్‌భాషాతో పాటు అన్ని మండలాల నోడల్ ఆఫీసర్లను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలోని ఐటీ విభాగం అధికారులు రమేష్, శ్రీనివాస్‌లు అభినందిస్తూ ఉత్తర్వులు పంపారు. మొత్తం 3100 పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరుశాతం 93.70 శాతంగా నమోదుకావడంతో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచింది. ఉపాధ్యాయుల హాజరుశాతం వందశాతం చేరుకోవాలని, ఎవరైనా క్యాజువల్ లీవ్/ ఆన్‌డ్యూటీ/ ట్రైనింగ్/ డిప్యుటేషన్‌లో ఉన్నా ఏపీటెల్స్ యాప్‌లో తప్పక వివరాలు పంపాలన్నారు. లేని పక్షంలో సంబంధిత ఉపాధ్యాయుడు గైర్హాజరైనట్లుగా భావించాల్సి ఉంటుందని, ఈ సందర్భంలో ఉపాధ్యాయునిపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే క్రమంలో ప్రతి పాఠశాలలోను పదో తరగతి విద్యార్థి హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవాలని స్పష్టం చేశారు.

గతం రోజులు గుర్తుకు:

కంప్యూటర్‌కు పూలమాలవేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న దృశ్యాన్ని చూసిన పలువురు మాత్రం ఇదేమి చోద్యం అంటూ ఆశ్చర్యపోయారు. ఆనందం ఉంటే ఉండవచ్చు కానీ ఏకంగా కంప్యూటర్‌కు పూలమాల వేస్తారా అంటూ విస్తుపోయారు. దీనిని మరికొందరైతే పాతికేళ్ల కిందట టీవీలో భక్తి సినిమా వస్తుందంటే టీవీ మొత్తానికి పూలదండ వేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని పేర్కొంటూనే ఏదైనా ఆనందం ఆనందమే... కాకుంటే వీరిలో మరికాస్త పెరిగిందంతే అంటూ చర్చించుకోవడం గమనార్హం.

ఎస్‌ఎల్‌ఏఎస్ పరీక్ష వాయిదా!

- శిక్షణ ముగింపులో ప్రకటన
- జన్మభూమి కార్యక్రమాలే అడ్డంకి
- పరీక్ష తేదీలు మళ్లీ ప్రకటిస్తామని పేర్కొన్న వైనం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీఈబీ కార్యదర్శి హనుమంతరావు

ఒంగోలు: ఎస్‌ఎల్‌ఏఎస్ పరీక్షను సజావుగా నిర్వహించాలంటూ స్థానిక అధికారులు మొదలు రాష్ట్రస్థాయి ప్రతినిధుల వరకు జిల్లాలోని 52 మండలాల్లోని కమ్యూనిటీ రీసోర్సు పర్సన్లకు శిక్షణ ఇచ్చారు. అయితే శిక్షణకు ముగింపు పలకబోతున్న సమయంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుంచి పరీక్షలను వాయిదా వేస్తూ ఉత్తర్వులు వెలువడడం గమనార్హం.

శిక్షణ ప్రారంభం ఇలా:

ఈనెల 5, 6, 8 తేదీల్లో విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్ లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్‌ఎల్‌ఏఎస్) 2018 పేరిట రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చి అండ్ ట్రైనింగ్ సంస్థ సూచించిన పాఠశాలల్లో ఈ పరీక్షను సీఆర్‌పీలు నిర్వహించాల్సి ఉంటుంది. సీఆర్‌పీలు తాము పనిచేసే క్లస్టర్ లేదా మండలాల్లో కాకుండా ఇతర క్లస్టర్ లేదా మండలాల్లో ఈ పరీక్ష నిర్వహించాలి. నాలుగో తరగతి పరీక్షను జిల్లా వ్యాప్తంగా 101 పాఠశాలల్లో, 6, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించే పరీక్ష 82 పాఠశాలల్లో నిర్వహిస్తారు. ఇందుకోసం ప్రతి తరగతికి సంబంధించి 2500 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. వీరిలో 1250 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కాగా, మిగిలిన 1250 మంది ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలు ఉన్నారు. మర్రిపూడి, జరుగుమల్లి, లింగసముద్రం, వెలిగండ్ల మినహా మిగిలిన అన్ని మండలాల్లో ఈ పరీక్ష నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భాగంగా పరీక్షలు ఎలా నిర్వహించాలనే దానిపై స్థానిక సర్వశిక్షా అభియాన్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం శిక్షణ జరిగింది. రాష్ట్రస్థాయి రీసోర్సు పర్సన్లు డేవిడ్, ప్రకాష్‌లతో పాటు స్థానిక డీసీఈబీ కార్యదర్శి ఆర్.హనుమంతరావు, ఏఎంఓ టి.హనుమంతరావు, అసిస్టెంట్ ఏఎంఓ శామ్యూల్‌లు పాల్గొని 130 మంది సీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థికి, ఉపాధ్యాయుడికి, ప్రిన్సిపాల్‌కు వేర్వేరుగా ప్రశ్నాపత్రాలు ఉంటాయి. ప్రతి తరగతికి భాషాపరంగా తెలుగు /ఆంగ్లం ఉదయం, సాయంత్రం గణిత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకుగాను సీఆర్‌పీలు పరీక్షను ఎలా నిర్వహించాలనే దానిపై పలు సూచనలు చేశారు. దాంతోపాటు నాలుగో తరగతి విద్యార్థులకు సైతం ఓఎంఆర్ షీట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఓఎంఆర్ షీట్‌లో బహుళైచ్ఛిక ప్రశ్నల ద్వారా సమాధానాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. 4వ తరగతి విద్యార్థికి మాత్రం పది ప్రశ్నలను మౌఖికంగా అడుగుతూ విద్యార్థుల నుంచి సమాధానాలను రాబట్టాల్సి ఉంటుందంటూ వివరించారు. 6, 9 తరగతులకు మాత్రం రెండు ప్రశ్నలను సృజనాత్మకమైనవి ఇవ్వడం జరుగుతుందని, వాటికి విడిగా తెల్లపేపరుపై సమాధానాలను రాయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు అందరి వద్ద పెన్సిల్, ఎరేజర్లు ఉన్నదీ లేనిదీ పరీక్ష ప్రారంభానికి ముందే తనిఖీ చేసుకోవాలని, ఓఎంఆర్‌లను పూర్తిగా ఆంగ్లంలోనే నింపాల్సి ఉంటుందంటూ పలు సూచనలు చేశారు. అయితే శిక్షణ కార్యక్రమం మరికొద్దిసేపట్లో ముగుస్తుందనగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఒక ఉత్తర్వు వెలువడింది. ఈనెల 5, 6, 8 తేదీల్లో నిర్వహించాల్సిన స్టూడెంట్ లెర్నింగ్ ఎచీవ్‌మెంట్ సర్వే 2018ను జన్మభూమి కారణంగా వాయిదా వేస్తున్నామని, కనుక మరలా ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని పేర్కొనడం కొసమెరుపు.

సర్ వర్రీ

- కాస్‌లో చుక్కలు చూపిస్తున్న సర్వర్
- సర్వర్ సమస్యతో ముందుకు కదలని ట్రాకింగ్
- తలలు పట్టుకుంటున్న అంగన్‌వాడీలు





ఒంగోలు టౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలకు సర్వర్ చుక్కలు చూపిస్తోంది. కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ (కాస్) కింద అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని సమగ్ర సమాచారమంతా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ఆండ్రాయిడ్ ఫోన్లు అందించింది. ప్రాజెక్టుల వారీగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ ద్వారా రిపోర్టులు ఏవిధంగా పంపించాలో కూడా తెలియజేసింది. అష్టకష్టాలుపడి ఆన్‌లైన్ రిపోర్టింగ్ విధానాన్ని నేర్చుకున్న అంగన్‌వాడీలకు సర్వర్ రూపంలో సమస్య వచ్చిపడింది. గత కొన్ని రోజుల నుంచి సర్వర్ పనిచేయకపోవడంతో అంగన్‌వాడీలు తలలు పట్టుకుంటున్నారు. ఏరోజుకారోజు రిపోర్టు పంపించేందుకు అంగన్‌వాడీలు సిద్ధంగా ఉన్నప్పటికీ సర్వర్ సమస్య తలెత్తడంతో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని 11 ప్రాజెక్టుల్లో కాస్ పైలెట్ ప్రాజెక్టుగా గత ఏడాది ప్రారంభించారు. ఆ 11 ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. తదుపరి ఈ ఏడాది ద్వితీయార్థం నుంచి మిగిలిన 10 ప్రాజెక్టుల్లో కాస్ అమలు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మాస్టర్ ట్రైనర్లు నియమించి ప్రాజెక్టుల వారీగా అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులకు తగ్గకుండా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఏ రోజుకారోజు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమగ్ర సమాచారం ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా అప్‌డేట్ చేస్తూ ఉండాలి. అయితే గతంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన 11 ప్రాజెక్టులకు ఎంత కెపాసిటీ ఉందో అంతే కెపాసిటీని ప్రస్తుతం సర్వర్‌కు ఇవ్వడంతో అది అందుకోలేకపోతోంది. దాంతో జిల్లాలోని 21 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 4244 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన వివరాలను ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తుండటంతో సర్వర్ సమస్య తలెత్తి ఆ సమాచారమంతా 'అన్ సెంట్'లో స్టోరేజీ అవుతోంది. దీంతో అంగన్‌వాడీలకు సరికొత్త సమస్య వచ్చి పడింది. సర్వర్ లైన్‌లోకి వచ్చేసరికి గతంలో ఆన్‌లైన్ చేసిన సమాచారమంతా తిరిగి చేయాల్సి రావడంతో వారికి డబుల్ పని అవుతోంది. కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఆండ్రాయిడ్ ఫోన్ ఆపరేటింగ్‌కు సంబంధించిన పరిజ్ఞానం పూర్తి స్థాయిలో రాకపోవడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. అలాంటి వాటిపై కొంతమంది సూపర్‌వైజర్లు దృష్టి సారించి సకాలంలో ఆన్‌లైన్ ద్వారా రిపోర్టు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ సర్వర్ సమస్య తలెత్తడంతో వారు కూడా తల్లడిల్లుతున్నారు.

సీఎం డ్యాష్ బోర్డుతో కనెక్ట్

అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనితీరుపై నిఘా ఉంచేందుకు కాస్‌ను సీఎం డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేశారు. సీఎం డ్యాష్ బోర్డులో ఏడు శాఖలు ఉన్నాయి. వాటిలో ఐసీడీఎస్ కూడా ఉంది. సీఎం డ్యాష్ బోర్డులో ఆ ఏడు శాఖలకు సంబంధించిన పనితీరును పరిశీలించే సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలను కూడా గమనించే అవకాశాలు ఉన్నాయి. ప్రాజెక్టుల వారీగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో మూడు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులు ఎంతమంది ఉన్నారు, గర్భిణులు – బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారిలో ఎంతమందికి అన్న అమృతహస్తం అందిస్తున్నారు తదితర వివరాలను లోతుగా పరిశీలించే అవకాశాలు ఉన్నాయి. అయితే సర్వర్ సమస్య తలెత్తడం వల్ల ఆన్‌లైన్ రిపోర్టింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో సీఎం తన డ్యాష్ బోర్డు ఓపెన్ చేసి జిల్లాల వారీగా ప్రాజెక్టుల పనితీరును పరిశీలించే సమయంలో ఎక్కడ తమ జిల్లా వెనుకబడినట్లు కనిపిస్తుందోనని ఐసీడీఎస్ జిల్లా అధికారులు భయపడుతున్నారు. జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే ఎక్కడ తమ పనితీరు బయటపడి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని సీడీపీఓలు, సూపర్‌వైజర్లు వణికిపోతున్నారు. సర్వర్ సమస్య తలెత్తిందని చెప్పినా ముఖ్యమంత్రి దాని గురించి పట్టించుకునే పరిస్థితులు ఉండవని కొంతమంది అధికారులు వాపోతున్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిన చందంగా కాస్‌కు సర్వర్ సమస్య తలెత్తడంతో ఐసీడీఎస్ అధికారులంతా హడలిపోతున్నారు.

భూములు సాధించే వరకూ పోరాటం

- గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు
- ఇండ్ల స్థలాల కోసం తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి

చినగంజాం: గిరిజనులకు కేటాయించిన భూములను గిరిజనులకే పంచి పెట్టాలని భూములను సాధించేంత వరకు పోరాడి తీరుతాం అని గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో గోసు శ్రీనివాస్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం, కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాలక్ష్మి కాలనీ, కడవకుదురు యానాది సంఘం కాలనీ, రామకోటేశ్వర కాలనీ, పోలేరమ్మ కాలనీలకు చెందిన గిరిజన, దళిత, మధ్య తరగతి ప్రజలు 1992 నుంచి వాగు పోరంబోకు భూమిలో చిన్న చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రజానీకాన్ని ఇళ్ల పట్టాలిస్తామంటూ తహశీల్దార్ మోసగించారని, స్థలాన్ని ఖాళీ చేయించి, తమ స్వార్థం కోసం తన బంధువులకు, అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టారని, భూములను ఆన్‌లైన్ చేసి వారికి ఆ భూమిపై కోర్టు హక్కు కల్పించిందంటూ చెప్పడం దుర్మార్గం అని పేదలు పేదలకు చెందేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం పర్చూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జీ ప్రతాప్ కుమార్ ధర్నాకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ పేదల పక్షాన తమ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం దళిత, గిరిజన సంక్షేమం మా ధ్యేయం అంటూ ప్రగల్భాలు పలుకుతూ, వారి పొట్ట గొడుతూ, తమ పార్టీ నాయకులతో దాడులు చేయించడం జరుగుతుందన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకూ ప్రజల పక్షాన పోరాటం చేయడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఇండ్ల స్థలాలు కావాలంటూ ధర్నా నిర్వహించిన సుమారు 300 కుటుంబాలకు పైగా ప్రజలు తహశీల్దార్ కార్యాలయంలోకి వెళ్ళి బైఠాయించి కార్యాలయాన్ని ముట్టడించారు. ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా చేస్తున్న తహశీల్దార్ డౌన్‌డౌన్ అంటూ, ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వకుండా బంధువులకు కట్టబెట్టారంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు గిరిజన రాష్ట్ర, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇండ్ల స్థలాల పోరాట కమిటీ అధ్యక్షుడు గంధం వెంకట్రావు, జిల్లా యానాది సమాఖ్య ప్రధాన కార్యదర్శి అద్దంకి వెంకట్రావు, కమిటీ సభ్యులు సీహెచ్ శ్రీనివాసరావు, తిరువీదుల చిరంజీవి, అద్దురి అంకమ్మరావు, కొమ్ము దేవదానం, మెళిక శ్రీనివాస్, తిరుమలేశ్వరరావు, చౌటూరి శ్రీనివాస్, రాచగిరి మహేష్, మల్లవరపు లక్ష్మయ్య భారీ సంఖ్యలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గిరిజనులు

రెడీ.. వన్..టూ..త్రీ స్టార్ట్!

- పబ్లిసిటీ ఈవెంట్‌గా జన్మభూమి
- సీఎం సభ మొత్తం టీవీలో చూడకుంటే పింఛన్ ఇవ్వబోమన్న అధికారులు
- సాయంత్రం వరకు పడిగాపులు కాసిన పండుటాకులు


టీవీ చూస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు

గిద్దలూరు రూరల్: మండలంలో కె.ఎస్.పల్లి పంచాయతీ పరిధిలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెన్షన్ల కోసం మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అయితే అధికారులు ఎంతకూ పెన్షన్ పంపిణీ చేయకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

పైగా దర్శిలో మంగళవారం చేపట్టిన సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని టీవీలో చూడాలని కార్యక్రమం అంతా పూర్తిగా చూస్తేనే పెన్షన్ల పంపిణీ చేస్తామంటు అధికారులు చెప్పారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వృద్ధులు, వికలాంగులు, వితంతువులంతా టీవీ చూస్తు ఉండిపోయారు. పెన్షన్ కోసం దిగువమెట్ట, దిగువమెట్ట తండా, పెద్ద చెరువు, ఉప్పలపాడు గ్రామాల నుంచి వచ్చినవారితో కె.ఎస్.పల్లి పంచాయతీ కార్యాలయం నిండిపోయింది. దూర ప్రాంతాల నుంచి డబ్బులు ఖర్చు చేసుకొని ఆటోల్లో వచ్చినవారు తిండీ తిప్పలు లేకుండా సాయంత్రం వరకు ఉండిపోయారు. ఇష్టం లేకున్నా బలవంతంగా కూర్చోబెట్టి టీవీ చూడమంటే ఏం చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి వద్ద పనులు మానుకుని కార్యాలయం వద్ద గంటల తరబడి వేచి ఉండాలంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అధికారులు మాత్రం వేలిముద్రలు వేసే యంత్రం పనిచేయకపోవడంతో పెన్షన్లను పంపిణీ చేయలేదని.. మెషీన్‌ను గిద్దలూరుకు పంపామని వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు.

తిండి తిప్పలు లేకుండా కూర్చోవాలా?



దిగువమెట్ట నుంచి ఉదయం 9 గంటలకు వచ్చాను. సాయంత్రం 5 గంటలవుతున్నా పెన్షన్ ఇవ్వలేదు. ఈ రోజు ఇవ్వమని చెబితే ఇంటికి వెళతాము కదా! ఆ టీవీలో సీఎం కార్యక్రమం వస్తుంది ఇక్కడే కూర్చోమంటున్నారు. తిండి తిప్పలు లేకుండా ఎలా కూర్చోవాలి?
– తిరుపతయ్య

చార్జీలు పెట్టుకుని వచ్చా



దిగువమెట్ట నుంచి ఉదయం ఆటోలో వచ్చాను. గంటల తరబడి ఇక్కడే వేచి ఉండమంటే ఎలా ఉండాలి. మా పెన్షన్ డబ్బులు మాకు ఇస్తే ఇంటికి వెళ్లి పనులు చేసుకుంటాం.
– రామలక్ష్మమ్మబాయి



ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కు వెళ్లినట్లుంది. రాష్ట్ర ప్రభుత్వం చేసేది గోరంత.. చూపించేది కొండంతలా మారింది. ఏ పని చేసినా పబ్లిసిటీ స్టంట్‌గానే మారింది. ఈదఫా జన్మభూమి ఎపిసోడ్‌లో సామాజిక పింఛన్లు అందుకొనే వృద్ధులు, వికలాంగులు, వితంతువులనూ నటులుగా చేర్చారు. 'దర్శిలో సీఎంగారి సభ అంతా టీవీల్లో చూస్తేనే పింఛన్ ఇచ్చేది' అంటూ అధికారులు.. పింఛన్ సొమ్ము కోసం పంచాయతీ కార్యాలయాల వద్దకు మంగళవారం వచ్చినవారికి షరతు విధించారు. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల దాకా వాళ్ల డబ్బుమీద చేతులు పెట్టి ఎటూ కదలనివ్వలేదు.

ఎప్పుడిస్తారో ఏందో!

చీరాల టౌన్: ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా ఒకటో తేదీన అందాలిన్సన పింఛన్ కోసం తిప్పలు పడుతున్నారు. జీవిత చరమాంకంలో ఆర్థిక తోడ్పాటునందించేందుకు ప్రవేశపెట్టిన పింఛన్ పథకాన్ని పాలకులు, అధికారులు సక్రమంగా అమలు చేయకపోవడంతో పంచాయతీ కార్యాలయాల వద్ద ఒకటో తేదీ నుంచి వేచి చూడాల్సి వస్తోంది.

ఆన్‌లైన్ కష్టాలు..

ఎన్నో రకాలుగా మారుతూ వస్తోన్న పింఛన్ పంపిణీ వ్యవహారం ప్రస్తుతం ఆన్‌లైన్ సమస్యతో ముందుకు సాగడం లేదు. ఉదయం 7 గంటల నుంచి ఎదురు చూస్తున్నా ఆన్‌లైన్ పనిచేయడం లేదంటూ అధికారులు లబ్ధిదారులతో బుకాయిస్తున్నారు. చీరాల మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు గాను కేవలం 5 గ్రామాల్లోనే సక్రమంగా పింఛన్ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్‌దారులు ఎదురు చూసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో కనీసం బిళ్లలు కూడా కొనుక్కోలేని పరిస్థితి దాపురించింది. పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏప్పుడు ప్రారంభిస్తారో కనీసం ఆ గ్రామాల్లో కూడా ప్రచారం చేయకపోవటంతో రెండు మూడు రోజులుగా లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.


తోటవారిపాలెంలో పింఛన్ కోసం ఎండలో ఎదురు చూస్తున్న వృద్ధులు, వికలాంగులు



సాయంత్రం 3 గంటలకు గవినివారిపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద..

గుంటూరులో ఒంగోలు కోడెల హవా

నాలుగు పళ్ల విభాగంలో మొదటి స్థానం కైవసం

ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా):

ఒంగోలు గిత్తలు కదన రంగంలో కాలు దువ్వుతున్నాయి. సోమవారం రాత్రి స్థానిక నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాప్లయ్యచౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండ లాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన 14 జతలు, నాలుగు పళ్ల విభాగంలో పన్నెండు జతలు పాల్గొన్నాయి. విజేతల వివరాలను నిర్వాహకుడు నూతలపాటి పరమేశ్వరరావు ప్రకటించారు.

కొట్లపాడు నుంచి సై..

ఈ విభాగంలో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 5,500 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టికుంట భార్గవ్ చౌదరి గిత్తలు 5,276.9 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా నకరికల్లు మండలం చల్లగుంట్ల గ్రామానికి చెందిన మేకా అంజిరెడ్డి గిత్తలు 5,000 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 4,750 అడుగులు లాగి నాలుగో స్థానాన్ని, గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం గుంటిపాలెంకు చెందిన మండాది కోటేశ్వరరావు గిత్తలు 4,679 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని దక్కించుకున్నాయి. యజమానులకు నగదు బహుమతులను అందించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ వ్యవహరించారు.


బండ లాగుడు పోటీల్లో సత్తా చూపుతున్న ఎడ్ల జత

రెండు పళ్ల విభాగంలో..

గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెందిన అరిగల కార్తీక్‌నాయుడు గిత్తలు 4,323.4 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అలాగే, గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన శిరిగిరి రామకోటయ్య గిత్తలు 4,240.3 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన కానాల వెంకటరెడ్డి గిత్తలు 4,037 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని పొందాయి. గుంటూరు టౌన్ అగ్రహారానికి చెందిన చందోలు చినకోటేశ్వరరావు గిత్తలు 3,927 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా కొల్లిపరకు చెందిన అల్లం వేమారెడ్డి (ఒక గిత్త), గుదిబండ మణికంఠారెడ్డి (ఒక గిత్త) జత 3,750 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఏసీబీ కోర్టు అటెండర్ మృతి


మృతుడు కృష్ణమోహన్


ప్రమాదానికి గురైన కారు

మార్టూరు: జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. అద్దంకికి చెందిన చింతల కృష్ణమోహన్ (38) విజయవాడలోని ఏసీబీ కోర్టులో అటెండరుగా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం విజయవాడ నుంచి అద్దంకి వెళ్లడం కోసం ఒంగోలు వైపు వెళుతున్న కారు ఎక్కాడు. కారు స్థానిక బొల్లాపల్లి సమీపంలోకి రాగానే డ్రైవరు ముందు వెళుతున్న లారీని ఢీకొట్టాడు. దీంతో ముందు సీటులో డ్రైవరు పక్కన కూర్చున్న కృష్ణమోహన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో చిలుకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కృష్ణమోహన్ గతంలో అద్దంకి రూరల్ విభాగంలో సాక్షి విలేకరిగా, సర్వదిన పత్రికలో విలేకరిగా పనిచేశారు. మృతుడు కృష్ణమోహన్‌కు భార్య, కుమార్తె, కుమారుడున్నారు. ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



Praja Sankalpa Yaatra



అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బ

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు
అడుగ

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు




వెల్లివిరిసిన ఆనందం..



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు. – చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

“నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ..” అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.


దంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

గని
లు


అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న


లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

సంతోషం!

నాల బాధల్ని తెలుసు వస్తా ఉండాడని డలేను. కనీసం ఆ . కానీ అన్న నన్ను తాకి గోగులు అడిగినాడు. అంటూ వాల్మీకిపురానికి వ్యక్తంచేశారు. ఆయన పక్కన నిలబడి జన ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Education

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■APగ౹౹ద్వారా ఉచితంగా కంప్యూటర్ ట్యాలీ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఉచిత భోజనం, ఉచిత హాస్టల్ వసతి కలదు. K.K.కంప్యూటర్స్, ఒంగోలు. ✆ 94419 03162 [O-617579]

TRAINING

■VR. CADD Solutions. Automotive Domain Training INT & EXT & BIW & EEE. 100% Training, Placement Assistance Location Chennai ✆ 96772 06408, 96000 03593 [O-617574]

Real Estate

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి కేవలం 6కి.మీ దూరంలో 11 మరియు 16 లక్షలకు మాత్రమే ఇల్లు నిర్మిస్తున్న మా లే అవుట్‌లో కొద్ది ఓపన్ ప్లాట్లు కలవు. సంప్ర : 85003 03535. [N-0900665]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర౹౹ 7060155247, 8449459755 [G-607]

Services

BUSINESS OFFER

■యూట్యూబ్, గూగుల్, ఫేస్‌బుక్, Amazon, ఫ్లిప్‌కార్ట్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్‌తో ప్రతి నెల మంచి ఆదాయం సంపాదించుకోండి. వివరాలకు ✆ 96427 64784 [O-617703]

■శశిశ్రీక్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాణ్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసినవాటినికొనబడును.9542424959,7097835856 [T-0890834]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్ : 75501 73997 / 75501 73998. [V- 688774]

■మీ ఇంటి వద్దనే ఉంటూ మీ ఖాళీ టైమ్‌లో వర్క్ చేయుట ద్వారా వారానికి అత్యధిక ఆదాయం సంపాదించే అవకాశం. అందరూ ఆహ్వానితులే (చీరాల,ఇంకొల్లువారికిప్రాధాన్యత.7287024261 [G-676708]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

MARRIAGE SERVICES

■L.V.రెడ్డిమ్యారేజ్‌బ్యూరో అన్ని కులముల వారికి 1వ/2వ లేటుమ్యారేజ్ – డైవర్సీస్/ విడోయర్స్, పెన్షనర్స్(స్త్రీ/పు)దేశ,విదేశపెండ్లి సంబంధములు కుదర్చబడును.✆ 81420 11880, 89779 16880 [O-617577]

CELL PHONE MECHANISM

■సెల్‌ఫోన్ మెకానిజంలో అత్యుత్తమ శిక్షణ 2 నెలల్లో రోజుకి 2గం౹౹లు తెలుగులో నేర్పబ డును. పూర్తిగా పాడైన సెల్ ఫోన్స్‌కూడా రిపేరు చేయబడును. SBMC, ONG ✆ 99492 99482 [O-617702]

AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

Wanted

■పయనీర్ హోండా సర్వీస్ విభాగం కందుకూరు, ఒంగోలు బ్రాంచ్‌లకు వర్క్స్ మేనేజరు, కంప్యూటర్ ఆపరేటర్స్(M),టెలీకాలర్స్,టెక్నీషియన్స్,సర్వీస్ అడ్వయిజర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91009 11007 [OA-320]

■TV-4G న్యూస్ ఛానల్ నందు కందుకూరు, కొండపి నియోజకవర్గాలలో మండలాల వారిగా ఈవెంట్ వర్క్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 94417 18244, 94943 20769 [O-617576]

■ఒంగోలులోని ప్రముఖ E/M స్కూల్ నందు నర్సరీ నుండి 5th వరకు టీచర్లు, బస్, మ్యాజిక్ నడుపుటకు డ్రైవర్లు కావలెను ✆ 91216 60155, 77807 79680 [O-617575]

■డిల్లీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిఇంట్లో పనిచేయుటకు వంటమనిషి, వ౹౹ 24 to 40సం౹౹ మంచి జీతం, ఉచిత నివాసం కలదు. దామా కిరణ్ కుమార్ ✆ 7093152949 [OA-317]



■GTE INDIA ANTY RADIATION DEVISES నందు పనిచేయుటకు సేల్స్ మెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్/ఆపైన సంప్ర౹౹✆90103 27192. [O-617573]

■శ్రీగౌతమి విద్యా సంస్థలు-దర్శినందు అకౌంటెంట్ (ట్యాలీ E.R.P.-90), ఫిజికల్ డైరెక్టర్‌గా, DTP ఆపరేటర్ కావలెను. ✆ 98668 48371, 83339 05095 [O-617572]

■పార్ట్‌టైమ్ / ఫుల్ టైమ్ గృహిణులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులకు Newlife అందించే గొప్పఅవకాశము. సంప్ర౹౹ ✆ 95816 68626, 70754 01224, 98855 36630 [O-617546]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ౹౹వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ౹౹వైజర్స్-52, ట్రాలి సూ౹౹వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద A/cలు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు. ఉచితభోజన వసతి.అర్హతః10thఆపైన, వయస్సుః18-30సం౹౹ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్రః 9666224156, 8125894085 [G-611949]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం౹౹లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ౹౹10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం౹౹ 9703417043, 8367642170 [C-699306]

■గుంటూరులోని Master Minds నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Qualification: 10th/ Inter/ Degree, Age 22 plus. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Residential గా ఉండవలెను. Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33329 [G-1006]

■Gunturలో Master Minds Hostels నందు పనిచేయుటకు Male Hostel Incharges మరియు Asst. Hostel Incharges కావలెను. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Master Minds, 3/11, Brodipata,Guntur. Cell: 89784 80429 [G-1010]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ౹౹వై, జూ౹౹అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ మీ దండోరా టి.వి.చానల్‌లో పని చేయుటకు జిల్లాల వారీగా రిపోర్టర్స్, కెమెరామెన్, నియోజకవర్గాల వారీగా రిపోర్టర్స్ కావలెను. సంప్రదించండి : 83310 68064, 97019 66097 [N-867084]

■ Hyderabad లో మా కంపెనీలో జాబ్ చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/-+ ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Q:10th/ఇంటర్/ డిగ్రీ పాస్/ ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు. ఫ్రెషర్స్‌కు 2 నెలలు Training ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. వయస్సు: 18-28Yrs. అమీర్‌పేట్, Hyd. Maathru Bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 9849973149. [HA-5500]

■An I.S.O Certified Company Requires Project Managers, Zonal Co-Ordinators, Dist Co-Ordinators & Service Engineers. Q: B.Tech / Any Degree. With Minimum Exp: 2,3Yrs in Any Project ✆ 91000 31033. corporate@cal-on.com [O-617570]

విద్యుత్ ఇంజనీర్ అసోసియేషన్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఈ సుబ్బరాజు, ఇంజినీర్లు

ఒంగోలు సబర్బన్: స్థానిక రాంనగర్‌లోని విద్యుత్ భవన్‌లో ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఎస్ఈ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్పీ డీసీఎల్‌ను ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఇంజినీర్‌పై ఉందన్నారు. ఒంగోలు సర్కిల్‌ను రాష్ట్రంలోనే ఉత్తమ సర్కిల్‌గా తీర్చిదిద్దాలని కోరారు. విద్యుత్ స్తంభంలో పనిచేస్తున్న సిబ్బందిని కూడా కలుపుకొని కుటుంబసభ్యుల్లా కలిసిమెలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఈ టెక్నికల్ పి.వి.ఉషారాణి, ఒంగోలు డీఈ కట్టా వెంకటేశ్వర్లు, డీఈలు సత్యన్నారాయణ, రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, అసోసియేషన్ నాయకులు ఎం.హరిబాబు, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, కె.ప్రసన్న కుమార్, మధుసూదనరావు, సందీప్ ఇజ్రాయిల్, అంజిరెడ్డి, పాపారావు, కె.వి.పి.రంగారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో ఆధార్ కేంద్రం ప్రారంభం



ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో ఆధార్ నమోదు చేసుకుంటున్న యువతి

ఒంగోలు:

స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో ఆధార్ కేంద్రాన్ని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ కార్యాలయం చీఫ్ మేనేజర్ పి.కృష్ణమూర్తి, మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో చిరునామా మార్పు, పుట్టిన తేదీ నమోదులో లోపం, పేరు లేదా ఇంటిపేరు నమోదులో తప్పులు ఉన్నట్లయితే ఈ సెంటర్ ద్వారా రూ.30 చెల్లించి మార్పులు చేయించుకోవచ్చన్నారు. అంతే కాకుండా ఇప్పటివరకు ఆధార్ తీసుకోని వారు నూతనంగా ఆధార్‌ను పొందేందుకు సౌలభ్యం ఉందన్నారు. ప్రస్తుతం ప్రతి బ్యాంకు ఖాతాకు ఆధార్ నమోదు తప్పనిసరి అయినందువల్ల ప్రతి ఒక్కరు తమ బ్రాంచ్‌లో ఏర్పాటుచేసిన ఆధార్ సేవలను సద్వినియోగంచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు కె.జానకిరామయ్య, జి.విజయ్‌కుమార్, స్టాఫ్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి నాగరాజు, ఆధార్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఆధార్ డైరెక్టర్ సి.హెచ్.సురేష్, క్షేత్ర అధికారులు హరీంద్ర, మధుబాబు , బ్యాంకు సిబ్బంది , అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు

కృష్ణలంక (విజయవాడ తూర్పు): వృద్ధుడు అదృశ్యంపై కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశంజిల్లా వేటపాలెంనకు చెందిన యర్రగోపు రాములు(72) భార్యతో కలసి కర్నూలు జిల్లాలో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లారు. అతనికి అనారోగ్యంగా ఉండటంతో విజయవాడలో చికిత్స చేయించుకునేందుకు బయలుదేరి ఈ నెల 1న ఉదయం పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో దిగారు. మంచి నీళ్లు తాగి వస్తానని భార్యకు చెప్పి వెళ్లిన భర్త ఎంతసేపటికి తిరిగిరాకపోవడంతో చుట్టుపక్కల వెదకినా ఆచూకీ లభ్యంకాలేదు. దీంతో తన కుమారుడు హనుమంతరావుకు ఫోన్ చేసి విషయం చెప్పింది. అతను బస్‌స్టేషన్‌కు చేరుకుని పలు చోట్ల గాలించినా ఆచూకీ లభ్యంకాలేదు. దీందో మంగళవారం కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చీడ పీడల నివారణతో అధిక దిగుబడి

- ఉద్యానశాఖాధికారి ఆదిరెడ్డి
- మామిడిలో ఈ సమయమే కీలకం

ఉలవపాడు:

చీడపీడలు నివారించుకుని పోషకాల యాజమాన్యం సక్రమంగా చేసుకుంటే మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని ఉలవపాడు ఉద్యానశాఖాధికారి పి.ఆదిరెడ్డి తెలియచేశారు. మామిడిలో డిసెంబర్ నుంచి కీలకదశలు ప్రారంభమవుతాయని రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మామిడిలో ప్రస్తుత పరిస్థితులు, రైతులు చేయాల్సిన కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. మన జిల్లాలో సాగు పద్ధతులను బట్టి డిసెంబరు రెండవ పక్షం నుంచి జనవరి మొదటి వారంలో పూ మొగ్గలు వస్తాయి. వాటిని ఉత్తేజపరచి త్వరగా పూత తెప్పించ డానికి డిసెంబరులో పొటాషియం నైట్రేట్ (మల్టి-కె-13-0-45) 10 గ్రాములు, బోరాన్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. దీని వలన ఆడపూల శాతం పెరిగి ఫలదీకరణం జరుగుతుంది.

పురుగులు, తెగుళ్ల వాటి నివారణ:

తేనెమంచు పురుగు:

ఇది మామిడిలో తీవ్రంగా నష్టపరిచే పురుగు లేత ఆకులు, మొగ్గలు, పూత కాడల మీద గుడ్లు పెడతాయి. వారం రోజుల తరవాత పిల్లలు వచ్చి ఆకులు, పిందెలు, కాయల మీద రసం పీల్చడం వలన ఆకులు మాడిపోతాయి. పూత మాడిపోతుంది. పిందె రాలుతుంది. పురుగులు విసర్జించిన తేనె వంటి పదార్థంపై నల్లని మసి ఏర్పడుతుంది.

తామర పురుగు:

ఈ పురుగులు కోడిపేనులా చిన్నగా గోధుమ రంగులో ఉంటాయి. వేడి పెరిగే కొద్దీ వీటి వ్యాప్తి పెరుగుతుంది. ఈ పురుగులు కొత్త చిగురు మీద, పిందెల మీద, కాడల మీద గోకి గీరి రసాన్ని పీల్చడం వలన ఆకులు కమిలిపోయినట్లు పిందెలపై మంగు ఏర్పడుతుంది.

గూడు తొలచు పురుగు, పూతచుట్టు పురుగు:


ఈ పురుగులు ఆకులను గూడులుగా చేసి తిని నష్టపరుస్తాయి. ఈ పురుగు ఆశించిన పూల గుత్తిలో పిందెలు ఏర్పడవు. బాగా ఎదిగిన పురుగులు దారాలుగా నేల మీదకు దిగి మట్టిలో పొదిగి రెక్కల పురుగులుగా మారతాయి.

కాయతొలుచు పురుగు:

ఈ పురుగులు పిందె దశ నుంచి కాయను నష్టపరుస్తాయి. పిందెలు, కాయలపై పురుగులు ఏర్పడి కొన చుట్టూ రంధ్రం ఏర్పాటు చేస్తాయి. దీని వలన కాయలు కుళ్లి రాలిపోతాయి.



తేనెమంచు పురుగు వలన నష్టం ఇలా..



తామర పురుగు వలన పిందె నష్టం



తామరపురుగు వలన పూత నష్టం

తెగుళ్లు:

బూడిద తెగులు:

ఈ తెగులు చల్లని రాత్రులు, వెచ్చని పగటి పూట వాతావరణం ఉన్నప్పుడు సోకుతుంది. పూతకాడలు, పూలు చిరుపిందెలపై తెల్లని పౌడరు లా ఏర్పడి బూజు పెరుగుతుంది. దీని వలన పూత కాడలు రాలిపోతాయి. ఎక్కువగా రసాలు, సువర్ణరేఖ, నాటు రకాలపై ప్రభావం ఉంటుంది.

ఆకుమచ్చ, పూతమాడు, నల్లమచ్చ, ఆంత్రక్నోస్ తెగులు..

ఈ తెగులు సోకినపుడు ఆకులపై గోధుమ రంగు మచ్చలు, లేత రెమ్మలపై పూత కాడలపై నల్లని మచ్చలు కాయలపై నొక్కుకుపోయిన మచ్చలు ఏర్పడుతాయి. పిందెలపై నల్లని మచ్చలు ఏర్పడి పండ్లు రాలిపోతాయి.

ఈ మందులు పిచికారి చేసే సమయంలో శాండోవిట్ లేదా ఇండ్రిటాన్ వంటి గమ్ లేదా స్టిక్కర్స్ అనువాటిని 0.5 మి.లీ 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

నీటి యాజమాన్యం:

కాయ ఎదిగే సమయంలో పాదుల్లో నీరు పెట్టాలి. 4 అంగుళాల లోతులో నేల పదును అయ్యేలా తడులివ్వాలి. కాయల కోతకు నెల ముందు తడులు ఇవ్వడం నిలిపేయాలి.

పోషకాల యాజమాన్యం:

మామిడి కాయలు అంగుళం సైజు నుంచి భుజాలు ఏర్పడే వరకు త్వరగా పెరుగుతాయి. ఈ సమయంలో చెట్టుకు కిలో యూరియా, 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను పిందెలు బాదం కాయ సైజులో ఉన్నప్పుడు వేసి నీరుకట్టాలి. ఇలా పద్ధతులను సమగ్రంగా పాటిస్తే మామిడిలో నాణ్యమైన దిగుబడిని సాధించి మంచి ఫలసాయం పొందవచ్చు.




నల్లమచ్చ తెగులు సోకిన కాయ



బూడిద తెగులుసోకిన చెట్టు పూత



ఉలవపాడులో విస్తరించి ఉన్న మామిడి తోట



తేనెమంచు పురుగు

చీడ పీడల నివారణకు వాడవలసిన మందులు....

దశ	పిచికారి చేయాల్సిన మందులు మోతాదు (ఒక లీటరు నీటికి)	నివారించే చీడ పీడలు
1.పూ మొగ్గదశ	అసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్లోరో పైరిఫాస్ 2మి.లీ+నువాన్-0.5 మి.లీ బావిస్టిన్1గ్రా మాంకోజెబ్ 2.5గ్రా	తేనెమంచు పురుగు, తామర పురుగు ఆకుమచ్చ తెగులు
2.పచ్చిపూతదశ	ఇమిడాక్లోప్రిడ్ లేదా థయోమిథాక్సమ్ 0.85 మి.లీ+ నువాన్ 0.5మి.లీ. +కాంటాఫ్ 2. మి.లీ	తేనెమంచు పురుగు, తామర పురుగు, ఆకుమచ్చ తెగులు, పూత చుట్టు పురుగు, ఆకుమచ్చ బూడిద తెగులు
3.తెల్లపూత దశ	ఈ దశలో ఏ మందులు పిచికారీ చేయరాదు. అవసరమైతే అక్తారా 0.25మి.లీ+ఆంట్రకాల్, 2.5 గ్రా	తేనెమంచు పురుగు, తామరపురుగు, ఆకుమచ్చ తెగులు, పూత చుట్టు పురుగు ఆకుమచ్చ బూడిద తెగులు
4.నల్లపూత లేదా పిందె దశ	పాస్ఫోమిడాన్ 2.మి.లీ లేదా ఫి ప్రోనిల్ 2 మి.లీ+సాఫ్ 2 గ్రా తామర పురుగు ఉంటే ట్రేసర్, 0.3 మి.లీ పిచికారి చేయాలి.	తేనె మంచు పురుగు, తామర పురుగు, ఆకుమచ్చ తెగులు, పూత చుట్టు పురుగు ఆకుమచ్చ బూడిద తెగులు
5 కాయ పెరుగుదల దశ	19:19:19 లేదా 13-0-45 10 గ్రా	పోషక లోపాలు సవరించబడి కాయసైజు పెరుగుతుంది.

దేశం గర్వించదగ్గ నేత బర్ధన్

ఒంగోలు టౌన్: దేశం గర్వించదగ్గ నేత ఏబీ బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర నాయకుడు నల్లూరి వెంకటేశ్వర్లు కొనియాడారు. పేద, బడుగు, కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి తుది శ్వాస వరకు పోరాడారన్నారు. బర్ధన్ రెండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లూరి మాట్లాడుతూ వామపక్షాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమం నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. సీపీఐ నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ దేశంలో పెచ్చరిల్లుతున్న మతోన్మాద ఆగడాలను అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వీవీఆర్ చౌదరి, ఎస్‌డీ సర్దార్, సుబ్బారావు, గోరంట్ల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఒప్పంద ధరలు అమలు చేయాలి

- ఏఎంసీలకు రివాల్వింగ్ ఫండ్ కేటాయించాలి
- పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి
- సీఎంకు విన్నవించిన రైతు సంఘం నాయకులు

ఒంగోలు టూటౌన్: సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోలులో కొత్త ఒప్పంద ధరల అమలుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకుడు దుగ్గినేని గోపీనాథ్, మండవ శ్రీనివాసరావు, కర్ర రైతులు సోమవారం సీఎంకు విన్నవించారు. జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో సాగు చేస్తుండగా .. కర్ర కొనుగోలులో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకుండా దళారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కొన్నేళ్లుగా ఒప్పంద ధరలు అమలు చేయకపోవడంతో రైతులకు కనీసం పెట్టుబడులు కూడా రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కేటాయిస్తున్న రివాల్వింగ్ ఫండ్‌ను రద్దు చేయడంతో రైతులకు కష్టాలు వచ్చి పడ్డాయన్నారు. తిరిగి రివాల్వింగ్ ఫండ్‌ను పునరుద్ధరించాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఎంపిక చేసిన వేబ్రిడ్జిల వద్దనే పేపరు మిల్లులతో డంపింగ్ యార్డు పాయింట్ ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించిన ధరలు జామాయిల్‌కు ఒక టన్నుకి రూ.4,600, సుబాబుల్‌కు టన్ను రూ.4,400 చొప్పున కొనుగోలు చేసేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

4న శ్రీగిరిలో వకుళారాధన

–అమ్మ ప్రాశస్త్యంపై గరికపాటి ప్రసంగం

ఒంగోలు కల్చరల్:

స్థానిక సిద్దేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 4వ తేదీ గురువారం వకుళారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు మంగళవారం వెల్లడించారు. ఆలూరు సీతారామమ్మ ఆరాధనోత్సవం సందర్భంగా వకుళారాధన నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మపాదారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు 'అమ్మ ప్రాశస్త్యం' అనే అంశంపై మహా సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు ఉపన్యసిస్తారని భక్తులు, సాహిత్యాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిరసనలు..నిలదీతలు..



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి చల్లా విజయ్ మోహన్



మద్యం తీసివేయాలని అధికారులను నిలదీస్తున్న మహిళ



రేషన్ కార్డు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వ్యక్తి

- గ్రామసభల్లో అధికారుల నిలదీత
- అర్జీలు ఎన్నిసార్లు ఇచ్చినా పరిష్కరించడం లేదని ఆగ్రహం
- మొక్కుబడిగా నాలుగు రేషన్‌కార్డుల పంపిణీ

కొత్తపట్నం:

పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు, భూమి ఆన్‌లైన్ కోసం ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కరించడం లేదు'. గతంలో ఇచ్చిన అర్జీలను పరిష్కరించకుండా మళ్లీ సభలు నిర్వహించడం ఎందుకని ప్రజలు అధికారులను నిలదీశారు. గత ఏడాది జన్మభూమి సభల్లో పెట్టుకున్న అర్జీలకు ఇంత వరకు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. నాలుగు సార్లు గ్రామ సభలో ఇచ్చిన భూమి ఆన్‌లైన్ అర్జీని కూడా పరిష్కరించలేదని ఒక వ్యక్తి సభ దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా గుండమాలలో సర్పంచ్ పంత్రంగం నాగేంద్రం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ పెద్దలు పీత స్వాములు, మూబాది రామారావు, కొక్కిలగడ్డ నారాయణ, మరి కొంత మంది పెద్దలు సముద్రపు తీరాన ఇసుక తీసి హేచరీలకు తరలిస్తుంటే ఎందుకు పట్టించుకోలేదని తహశీల్దార్‌ను నిలదీశారు. సభలో సమాధానం చెప్పకుండా సభ నుంచి మధ్యలో ఆ పెద్దలను ఒక్క ఇంట్లోకి తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన గొల్లబోతు భూలక్ష్మిమ్మ మా గ్రామంలో మద్యం తీసివేయాలని అధికారులను నిలదీశారు. మత్స్యకారుల గ్రామాల్లో సముద్రం వరకు రోడ్లు ఉంటే గుండమాల గ్రామంలో లేదని, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే జనార్దన్ హామీ ఇచ్చారని, నాలుగేళ్లు కాస్తున్నా ఎందుకు వేయలేదని నిలదీశారు. అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసివెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మధ్యాహ్నం మోటుమాల గ్రామంలో సర్పంచ్ పురిణి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. చినిగే కోటయ్య మాట్లాడుతూ కిరోసిన్, చక్కర ఎందుకు నిలుపదల చేశారని అధికారులను ప్రశ్నించారు. తహశీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ ఉంటుందని కిరోసిన్‌తో పనిలేదని కూర్చోపో కోపంతో చెప్పారు. కోడూరి కోటయ్య సర్వే నంబర్ 960–3లో 1–28 ఎకరాలు, సర్వే నెంబర్ 641–1లో 0–32 సెంట్ల భూమిని నాలుగు జన్మభూమి గ్రామసభలకు అర్జీలు పెట్టుకున్నానని, ఇది ఐదో సారని తహశీల్దార్ ముందు మొరపెట్టుకున్నారు. ఆయా శాఖల అధికారులు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ పి.అజిత, పంచాయతీరాజ్ ఏఈ శివ రామకృష్ణ, గృహనిర్మాణ శాఖ ఏఈ సూర్యభగవాన్, విద్యుత్ ఏఈ సురేష్, వ్యవసాయాధికారి ఎస్ సుచరిత, ఏపీఓ దాస్, ఏపీఎం ఎల్ కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కాలేష, డాక్టర్లు భానుమతి, పద్మజ, పశువైద్యాధికారి విజయకుమార్‌రెడ్డి, హాస్టల్ వార్డున్లు రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధానమ్మ, దేవాదయ శాఖ కార్య నిర్వహణాధికారి పప్పు వెంకట్రావు, ఆయూష్ శాఖ ప్రసన్న గ్రామస్తులు పాల్గోన్నారు.

నగరపాలక పరిధిలో

ఒంగోలు అర్బన్: నగరపాలక పరిధిలో 5విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. త్రోవగుంట, ముక్తినూతలపాడు, కేశవరాజుకుంట, ఇస్లాంపేట, గోపాలనగరం ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభానికి ప్రత్యేక అధికారి చల్లా విజయ్‌మోహన్, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావులు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజల నుంచి రేషన్ కార్డులు, నివేశన స్థలాలు, పింఛన్లు తదితర సమస్యలపై అర్జీలను స్వీకరించారు. జన్మభూమి సందర్భంగా పలు ఆటల్లో పోటీలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందచేశారు. నగరపాలక కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ డి. సుందరరామిరెడ్డి, డీఈఈలు మాల్యాద్రి, అనీల్‌కుమార్; నోడల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సూర్య విద్యార్థికి స్వర్ణ పతకం



ఒంగోలు: వెంకట కృష్ణారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక సూర్య విద్యానికేతన్‌కు చెందిన దేవరపల్లి అభినయ్‌రెడ్డి రెండు విభాగాల్లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డిని మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకట రామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఐ.రంగనాయకమ్మ, అకడమిక్ డైరెక్టర్ బీఎస్ఆర్ శాస్త్రి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మాంటిస్సోరిలో ఘనంగా గణిత మహోత్సవ్



ఒంగోలు: మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో గణిత మహోత్సవ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 75 రకాల ప్రదర్శనలను ఏర్పాటుచేశారు. బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గణిత ఉపాధ్యాయుడు పిడుగు బాబూరావు మాట్లాడుతూ జీవితానికి అన్వయిస్తూ విద్యార్థులు గణితం నేర్చుకునేందుకు చేస్తున్న ప్రక్రియలు అద్భుతమన్నారు. ఇటువంటి తరహా బోధనలతో విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు గణితంపై ఆసక్తి పెరుగుతుందన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కరస్పాండెంట్ ప్రకాష్‌బాబుప్రిన్సిపాల్ సుచరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గత సమస్యలే పరిష్కరించ లేదు

ఒంగోలు అర్బన్: గత జన్మభూమి కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను ఇంత వరకు పరిష్కరించలేదని సీఐటీయూ నగర అధ్యక్షులు తంబి శ్రీనివాసులు ఒక ప్రకటనలో అన్నారు. గత సమస్యలు పరిష్కారం కాకుండా మొక్కుబడిగా జన్మభూమి విడతల వారీగా నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. పేదలకోసం ఇళ్లు కట్టిస్తామన్న ప్రభుత్వం నగరపాలక పరిధిలో ఎక్కడ స్థలం కేటాయించిందో ఖచ్చితంగా చెప్పాలన్నారు. పేదలకు ఇళ్లు, స్థానిక సమస్యలు ఎక్కడివక్కడే ఉంటే సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి అంటూ ప్రచారం చేసుకోవడం దారుణమన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్నింటిని పరిష్కరించారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

ప్రకాశంపై ప్రభుత్వానికి చిన్నచూపు

- రూ.10 వేల కోట్లు ఆదాయం తీసుకుంటున్నా అభివృద్ధి లేదు
- సీఎం తీరుపై సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి మండిపాటు



మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ఒంగోలు టౌన్: ప్రకాశం జిల్లా నుంచి పదివేల కోట్ల రూపాయల ఆదాయం తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లా అభివృద్ధికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు విమర్శించారు. పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం జిల్లా అభివృద్ధి కోసం తొమ్మిది అంశాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా ఇంతవరకు ఆ హామీల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు కూడా ఇచ్చిన హామీల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడటానికి సిద్ధంగా లేరన్నారు. జిల్లాకు రావలసిన వాటా సాగర్ నీరు కూడా వేరే జిల్లాకు మళ్లిస్తుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని అడిగేందుకు కూడా జంకుతున్నారన్నారు. అనంతపురం నుంచి అమరావతి వరకు హైవే నిర్మాణం కోసం పేదల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని విమర్శించారు. గంట సమయం తగ్గించడం కోసం ఈ హైవేను నిర్మిస్తున్నామని చెబుతూ 200 అడుగుల వెడల్పుతో పేదలకు భూములు లేకుండా చేస్తున్నారన్నారు. రోడ్డు పక్క షాపింగ్ మాల్స్ నిర్మించి వ్యాపారం చేసేందుకు ఈ భూమిని సేకరిస్తున్నారని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టుకు మూడేళ్ల కాలంలో రూ.390 కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. జిల్లాకు సీఎం ఇచ్చిన హామీల అమలు, సాగర్ జలాలపై ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అనంతపురం నుంచి అమరావతి వరకు హైవే పేరుతో పేదల భూములు లాక్కోవడం తదితర వాటిగురించి త్వరలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. సీపీఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రిటైర్డు ఏజేసీ షంషీర్ అహ్మద్, సుపరిపాలన వేదిక అధ్యక్షుడు టి.గోపాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు జీవీ కొండారెడ్డి తదితరులు ప్రసంగించారు.

స్పోర్ట్సుమీట్‌లో గౌతమి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ పర్వతరెడ్డి కిషోర్‌కుమార్

ఒంగోలు:

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక ఏబీఎం డిగ్రీ కాలేజీ ఆవరణలో నిర్వహించిన స్పోర్ట్సుమీట్‌లో గౌతమి ఈ టెక్నో స్కూలు విద్యార్థులు 15 బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పర్వతరెడ్డి కిషోర్‌కుమార్ అభినందించారు. పిల్లలకు ఆటపాటలతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని , ఆటల ద్వారా శారీరక వికాసం కూడా తోడ్పడినప్పుడే మానసిక వికాసం కలుగుతుందని భావిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\lfloor B = \lfloor B$ (ఉమ్మడి కోణం)

$\lfloor BQP = \lfloor BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90^0 అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం

AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



10th Class Special

మ్యాథమెటిక్స్ (తె.మీ.)

జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.



ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\lfloor B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad





AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below:
(AP TET - 2015)

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive


8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తింపు


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తింపు: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



టమోటా

- నష్టాల్లో టమోటా రైతులు
- కిలో రూ.2 కు పడిపోయిన రేటు


టమోటా కోస్తున్న కూలీలు

కంభం: ఆరు గాలం శ్రమించి టమోట సాగు చేస్తే ధరలు లేక పెట్టిన పెట్టుబడి కూడా చేతికందడం లేదని టమోటా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు వంద ఎకరాల వరకు రైతులు టమోటా పంట వేశారు. బోర్లకు నీళ్లందక వేలకు వేలు ఖర్చు చేసి ట్యాంకర్ల ద్వారా, ఇతర మార్గాల్లో పంటలకు నీళ్లు పెట్టి పంటను కాపాడుకున్నారు. దిగుబడి బాగా వస్తుందనుకుంటున్న సమయంలో ధరలు పూర్తిగా పడిపోయాయి. ఎకరాకు రూ.40 నుంచి రూ.50 వేలు ఖర్చవుతుందని గిట్టుబాటు ధరలు లేకపోవడంతో కోత కోసిన కూలీ డబ్బులు కూడా రావడం లేదని దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు పంటకు నీళ్లందించుకోలేక, కూలీలకు డబ్బులు ఇవ్వలేక పంటను అలాగే వదిలేస్తున్నారు.


మార్కెట్‌కు తరలించేందుకు బాక్సుల్లో పేర్చిన టమోటా

మార్కెట్‌లో తగ్గిన టమోటా ధరలు :
ప్రస్తుతం టమోటా ధరలు పూర్తిగా పడిపోయాయి. మార్కెట్‌లో 30 కేజీల బాక్సు రూ. 60 పడుతుందని కనీసం కేజి టమోటా రూ.2 కూడా పలకడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంభం, మార్కాపురంలలో టమోటా అమ్ముడుపోక పోవడంతో చీరాల, ఒంగోలు, ఇతర దూర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముకోవాల్సి వస్తుందని దీంతో అదనంగా రవాణ ఖర్చు కూడా అవుతోందని రైతులు చెబుతున్నారు. గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు



5 ఎకరాల్లో టమోటా వేశాను. సుమారు రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. ధరలు లేకపోవడంతో పెట్టుబడి కూడా చేతికొచ్చే పరిస్థితి కనబడటం లేదు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ఎ.పుల్లయ్య, టమోటా రైతు

దినసరి పనులకు సైకిల్ వాడితే ఆరోగ్యం

- ప్రత్యేక పోలీస్ రక్షణ దళం సభ్యుల సైకిల్ ర్యాలీ ప్రారంభం
- ర్యాలీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజి ప్రియదర్శిని


ప్రత్యేక పోలీసుల రక్షణలో బయలుదేరిన సైకిల్ ర్యాలీ

ఒంగోలు సబర్బన్:

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, దినసరి పనులకు సైకిల్ వాడితే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజి.ప్రియదర్శిని పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో మంగళవారం ఏపీ ప్రత్యేక పోలీస్ రక్షణ దళం పోలీసులు చేపట్టిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజి.ప్రియదర్శిని మాట్లాడుతూ కాలుష్యమవుతున్న పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ రక్షణ దళం పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించటం మంచి పరిణామమన్నారు. ముఖ్యంగా యువతలో పర్యావరణంపై అవగాహన కల్పించాలని, ప్రత్యేక రక్షణ దళం పోలీసులు చేపట్టిన శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చేస్తున్న సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లో చైతన్యం రావాలని ఆమె ఆకాంక్షించారు. సైకిల్ వాడితే ఖర్చు ఉండదని దానికి తోడుగా ఆరోగ్యం బాగుంటుందన్నారు.

ఆరోగ్యం–పర్యావరణ పరిరక్షణ అన్న నినాదంతో చేస్తున్న సైకిల్ యాత్ర అందరిలో పరివర్తన తేవాలని పిలుపునిచ్చారు. సైకిల్ యాత్రకు నాయకత్వం వహిస్తున్న ఏపీ ప్రత్యేక పోలీస్ రక్షణ దళం బెటాలియన్ కమాండెంట్ డాక్టర్ కె.నరశింహారావు మాట్లాడుతూ శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చేపట్టిన సైకిల్ ర్యాలీ మొత్తం 1,168 కిలో మీటర్ల మేర సాగనుందన్నారు.

వాతావరణాన్ని కాలుష్యం కోరల నుంచి కాపాడటమే లక్ష్యంగా సైకిల్ ర్యాలీ చేపట్టామన్నారు. 2017 డిసెంబర్ 27న శ్రీకాకుళంలో సైకిల్ ర్యాలీని ప్రారంభించామని చెప్పారు. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ ముందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజి.ప్రియదర్శిని జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.



Praja Sankalpa Yaatra


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పను స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

అలుపెరుగని అడుగులు





ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

● ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

